



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శనివారం 03 జనవరి 2026 - పేజీలు 9


## జిల్లాలో 35,690 పట్టాదారు

- ❖ 9 వరకు గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించి పంపిణీ
- ❖ కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

# పుస్తకాల పంపిణీ




**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** దేశ వ్యాప్తంగా భూ రికార్డులను డిజిటలైజ్ చేసి, కేంద్ర ప్రభుత్వ రిపాజిటరీలో భద్రపరచే విధానాన్ని అమలు చేస్తున్నామని కేంద్ర గ్రామీణాభివ ృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పట్టా పాస్‌బుక్స్ అనేది దశాబ్దాలుగా కొనసాగుతున్న కార్యక్రమమని, ఈ కార్యక్రమం నిర్వహించడానికి ప్రధాన కారణం భూ రికార్డుల వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలేనని తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో అంధ్ర ప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ క్రింద జరిగిన పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ , ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు , సర్వే సెటిల్ మెంట్ అండ్ ల్యాండ్ రెవెన్యు డైరెక్టర్ కూర్మనాధం, జియంసీ మేయర్ కోవెలమూడి రవీంద్ర బాబు, కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ మక్కేన మల్లిఖార్జున రావు, హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాష, సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ లతో కలసి పాల్గొన్నారు. డ్రోన్లు, రోవర్స్ ద్వారా అత్యంత కచ్చితంగా భూ హద్దులు నిర?యించి, రెండు నుంచి మూడు సెంటీమీటర్ల లోపే కొలతలు నమోదు

> **గతంలో వ్యక్తుల బొమ్మల కోసం పట్టాదారు పాస్‌బుక్స్ మార్పిడిపై వందల కోట్ల ప్రజాధనం ఖర్చు చేశారని, అదే నిధులతో అభివ ృద్ధి పనులు చేయవచ్చని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "వ్యక్తులు శాశ్వతం కాదు రైతులు, భూమి శాశ్వతం" అనే ఆలోచనతో రైతుల మనశ్శాంతి కోసం పట్టా పాస్‌బుక్స్‌ను మళ్లీ అందిస్తున్నారని తెలిపారు. ల్యాండ్ రికార్డ్స్ శాఖ తన పరిధిలో ఉండటంతో, భూమి సర్వే రీసర్వే ప్రక్రియలో ఆధునిక సాంకేతికతను విస్తృతంగా ఉపయోగిస్తున్నామని చెప్పారు.**

వివరాలు 2లో...



## మారిషన్ అధ్యక్షుడి పర్యటన నేపథ్యంలో

# పటిష్ట భద్రత

**జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్**

గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్: గుంటూరు లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని, సాయి బొమ్మిడాల నగర్, శ్రీ సత్యసాయి స్పిరిచువల్ సిటీలో జనవరి 3,4,5వ తేదీల్లో "ఆంధ్ర సారస్వత పరిషత్తు" వారి ఆధ్వర్యంలో 3వ ప్రపంచ తెలుగు మహా సభలు నిర్వహించనున్నారు. ఈ సభల నిర్వహణ అధ్యక్షులుగా ప్రముఖ గజల్ కళాకారుడు డా.గజల్ శ్రీనివాస్ వ్యవహరించనున్నారు. ఈ సభల్లో పాల్గొనడానికి మారిషన్ దేశాధ్యక్షులైన ధరమ్

వివరాలు 2లో...

## ప్రైవేట్ ఆసుపత్రిలో న్యాయవాదికి జరిగిన

# భీమా మోసంపై దర్యాప్తు జరిపించండి



**కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన న్యాయవాదులు**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు వారి తోటలోని ఒక ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో న్యాయవాదికి జరిగిన భీమా మోసం పై ప్రత్యేక దర్యాప్తు కమిటీని నియమించి వాస్తవాలను వెలుగు తీయాలని గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా కి ఫిర్యాదు చేసినట్లు న్యాయవాదులు కూరపాటి కిషోర్, షేక్ సుభాని, షేక్ కిఫాయత్, కోట సాంబశివరావు తెలిపారు. ఈ

వివరాలు 7లో...

## ప్రజాపరిపాలనకు

# జగన్ అనర్హుడు

జగన్ హయాంలో ఆరాచక, రాక్షస పాలన సాగిందన్నారు. గతంలో పట్టాదారు పాసుపుస్తకం పైనే కాకుండా, సరిహద్దు రాళ్లపై కూడా జగన్ రూ.700 కోట్ల ప్రజా ధనంతో తన ఫోటో వేసుకున్నాడని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ విమర్శలు చేశారు.



వివరాలు 2లో...

- ❍ అన్నదాతల బతుకులు మార్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- ❍ రైతులకు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా, తెదేపా పల్నాడు జిల్లా అధ్యక్షులు జాన్ సైదా

## పొగాకు రైతుల సంక్షేమమే

# టుబాకో బోర్డ్ లక్ష్యం

- అంతర్జాతీయ మార్కెట్లో భారతీయ పొగాకును ప్రోత్సహిస్తున్నాం
- టుబాకో బోర్డ్ చైర్మన్ యస్వంత్ కుమార్

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** పొగాకు బోర్డు కేవలం నియంత్రణ సంస్థగానే కాకుండా పొగాకు, రైతుల సంక్షేమానికి, అంతర్జాతీయ మార్కెట్లో భారతీయ పొగాకును ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుందని టుబాకో బోర్డు చైర్మన్ యస్వంత్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు లోని శ్రీ కన్వెన్షన్ లో జరిగిన పొగాకు బోర్డు వ్యవస్థాపక దినోత్సవం, స్వర? జయంతి వేడుకలలో పొగాకు బోర్డు చైర్మన్ యస్వంత్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విశ్వశ్రీ, ఐసీఎఆర్ - ఎన్ఐఆర్సీఎ డైరెక్టర్ డా. ఎం శేషు మాధవ్ పాల్గొన్నారు. టుబాకో బోర్డు వ్యవస్థాపకులు కొత్త రఘురామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టుబాకో బోర్డు చైర్మన్ యస్వంత్ కుమార్ మాట్లాడుతూ పోగాకు ఒక విశిష్టమైన పంట అని, పొగాకు రైతులకి సమాజంలో ఒక గొప్ప హుందాతనాన్ని , నిలువెత్తు బ్యారన్ ఒక ఆత్మ గౌరవానికి నిదర్శనంగా ఉంటుందన్నారు. ప్రపంచంలో పొగాకు సాగు ప్రారంభం నుంచి దేశంలోనూ,



వివరాలు 2లో...

# జిల్లాలో 35 690 పట్టాదారు పుస్తకాల పంపిణీ





మొదటి పేజీ తరువాయి

చేస్తున్నామని వివరించారు. ఈ సంస్కరణల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఇన్సెంటివ్ ప్రోగ్రామ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచి, ఇప్పటివరకు రూ.490 కోట్ల ఇన్సెంటివ్స్ పొందిందని చెప్పారు. పట్టణాల్లో పైలట్ ప్రోగ్రామ్‌గా భూ సర్వేలు జరుగుతున్నాయని, గుంటూరు, మంగళగిరి నగరాలు ఇందులో భాగమని, దీని ద్వారా రాష్ట్రానికి మరిన్ని వందల కోట్ల నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ల్యాండ్ రికార్డ్స్‌కు సంబంధించిన ఫిర్యాదులు అత్యధికంగా ఉన్నాయని, అన్నదమ్ముల మధ్య, పొరుగువారితో వివాదాలు శాశ్వతంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గుంటూరు జిల్లాలో ఇప్పటికే 30 గ్రామాల్లో ఈ కార్యక్రమం పూర్తయిందని, మిగిలిన గ్రామాల్లో కూడా మూడు నుంచి నాలుగు నెలల్లో పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. రైతులకు మనశ్శాంతి, భూమిపై పూర్తి భరోసా కల్పించడమే ఈ సంస్కరణల ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ గుంటూరు జిల్లా అభివ ృద్దే ధ్యేయంగా నిరంతరం క ృషి చేస్తున్న మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ చేతుల మీదుగా రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందించడం సంతోషంగా వుందన్నారు. పూర్వీకుల నుండి అందిన భూములపై గత ప్రభుత్వం ముఖ్యమంత్రి ఫోటోను ముద్రించి పట్టాదారు పాసు పుస్తకాలను అందించడంపై రైతులు అందోళన చెందారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి గత ప్రభుత్వం రైతులను భయాందోళనలకు గురిచేసిందని , 2024 ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు కూటమి ప్రభుత్వం రైతులకు రాజ ముద్ర తో పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నదని తెలిపారు. సర్వే సెటిల్ మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్ ఆర్.కూర్మనాథ్ మాట్లాడుతూ రీ సర్వేకి సంబంధించి జరిగిన తప్పిదాలను గుర్తించి రీ సర్వే ద్వారా నిజమైన హక్కుదారుకు వారి పేరున పట్టాదారు పాసు పుస్తకాలను అందించడం జరుగుతుందన్నారు. ఏపి లోని 16, 800 గ్రామాలు వుంటే వాటిలో 6,700 గ్రామాల్లో రీ సర్వే చేయడం జరిగిందన్నారు. ఈ 6,700 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించగా 7.50 లక్షలు అర్జీలు వచ్చాయన్నారు. వాటిని గుర్తించి పాసు పుస్తకాలు జారీ చేయడం జరిగిందన్నారు. జనవరి 2 నుండి జిల్లాలోని 35 గ్రామాల్లో రీ సర్వే నిర్వహిస్తున్నామన్నారు. జియంసీ మేయర్ కోవెలమూడి రవీంద్ర బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను తనఖా పెట్టిన నేపథ్యంలో భూములు కూడా తనఖా పెడుతుం దేమో ననే భయంతో రైతులు ఉండేవారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తర్వాత భూముల రీ సర్వే నిర్వహించి రాజ ముద్రతో కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను అందిస్తున్నారన్నారు. సంయుక్త కలెక్టర్ అశు తోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ దేశంలో ఆంధ్ర ప్రదేశ్ ఒక రోల్ మోడల్ గా రీ సర్వే ప్రాజెక్ట్ ను తీసుకువచ్చిందని , సైంటిఫిక్ గా డ్రోన్ , రూటర్లతో రీ సర్వే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి , ఆర్దిక శాఖ మంత్రి , జిల్లా కలెక్టర్ , ఆర్ డి ఓ లు గ్రామ సభలు నిర్వహించి గత ప్రభుత్వం చేసిన అవకతవకలను సరి చేసి జిల్లాలో 35690 పాసు పుస్తకాలను జనవరి 2 నుండి 9 వరకు గ్రామ సభలు నిర్వహించి రైతులకు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం జరిగే పీజీఆర్ ఎస్ లో భూ సమస్యలపై అర్జీలు ఎక్కువగా వస్తున్నందున రెవెన్యు క్లినిక్స్ ఏర్పాటు చేసి భూ సమస్యలను సత్వరమే పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డి ఆర్ ఓ ఎం ఎస్ కే ఖాజావలి , ఆర్ డి ఓ శ్రీనివాస రావు, మండల తహాశీల్దార్లు , సర్వేయర్లు , వి ఆర్ ఓ లు , రైతులు పాల్గొన్నారు.



## పేద ప్రజల పాలిట వరం సీఎం సహాయనిధి

**మంగళగిరి, మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో బాధపడే పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అని మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ పేర్కొన్నారు. శుక్రవారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి కి చెందిన తాత సుధా పద్మశ్రీ కు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1.75 లక్షల విలువైన ఎల్‌ఓసి చెక్కును అందజేశారు. ఈ సందరరేగా మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ... పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం పొం దవచ్చని, వారికైన ఖర్చును ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పేద ప్రజలకు ఎటువంటి సమ స్య వచ్చినా ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వై శివరామయ్య, మాదల రమేష్ బాబు, చిట్టి బొమ్మ వెంకటేశ్వరరావు, కనపాల సాగర్ , కంచర్ల బద్రి, జాలాది సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మారిషన్ అధ్యక్షుడి పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రత

మొదటి పేజీ తరువాయి

బీర్ గోకుల్, ఒడిస్సా గవర్నర్ కంభంపాటి.హరిబాబు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. మారిషన్ దేశాధ్యక్షులైన ధరమ్ బీర్ గోకుల్ 3వ తేదీ సాయంత్రం గుంటూరులోని ప్రముఖ %xuజ% వెల్కమ్ హోటల్ కు రానున్నారు. అక్కడ నుండి ప్రపంచ తెలుగు మహా సభలకు హాజరై, తర్వాత మంగళగిరిలోని ప్రముఖ దేవాలయం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకోనున్నారు. రానున్న మూడు రోజుల్లో జిల్లాలో పర్యటించనున్న ప్రముఖుల భద్రతను ద ృష్టిలో పెట్టుకుని ఐటీసీ హోటల్ నందు, శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణంలో, మంగళగిరిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఇంటెలిజెన్స్ ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, జిల్లా అదనపు ఎస్పీలు రవికుమార్, ఏ.హనుమంతు, ఇతర పోలీస్ అధికారులు పరిశీలించారు. ఆయా ప్రదేశాల్లో వీవీఐపీ గారి ప్రోటోకాల్ కు అనుగుణంగా చేపట్టవలసిన భద్రత మరియు బందోబస్తు ఏర్పాట్ల గురించి పోలీస్ ఉన్నతాధికారులు, రెవెన్యూ మరియు ఇతర శాఖల అధికారులు సమీక్ష నిర్వహించారు. అదే విధంగా గుంటూరులోని %xuజ% వెల్కమ్ హోటల్ నుండి శ్రీ సత్యసాయి స్పిరిచువల్ సిటీ వరకు మరియు మంగళగిరిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వరకు వెళ్ళేందుకు కల్పించవలసిన రూట్ బందోబస్తు గురించి పోలీస్ ఉన్నతాధికారులు చర్చించారు. ఈ సందరరేగా గుంటూరులోని %xuజ% వెల్కమ్ హోటల్ నందు వీవీఐపీకి పోలీస్ గౌరవ వందనం కల్పించడానికి, వారి భద్రతకు భంగం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయడానికి గుంటూరు జిల్లా ఎస్పీ, ఇంటెలిజెన్స్ ఎస్పీ లు క్షేత్ర స్థాయిలో పర్యటించి, చేస్తున్న ఏర్పాట్ల గురించి తెలుగు సారస్వత పరిషత్తు అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ తో చర్చించారు. వీవీఐపీల రాక కోసం సిటీ ప్రాంగణంలో నిర్మిస్తున్న హెలిపాడ్ ను పోలీస్ మరియు రెవెన్యూ అధికారులతో కలసి పరిశీలించారు. వీవీఐపీ పర్యటన కొరకు మంగళగిరిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, ప్రణాళికా బద్దంగా ఏర్పాట్లను పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తగిన ప్రణాళికతో ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టాలని సూచించారు. ఆలయం పరిసరాలలో సరైన బారి కేడింగ్ ఏర్పాటు చేసి ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్థానిక నార్త్ డిఎస్పీ మురళీ క ృష?కి సూచించారు. కార్యక్రమాల్లో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీలు లు, ఈస్ట్ డిఎస్పీ అబ్దుల్ అజీజ్ , నార్త్ డిఎస్పీ మురళీ కృష?, సౌత్ డిఎస్పీ భానోదయ, ఎస్బి డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బి సీఐ అలహరి. శ్రీనివాస్ ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## పొగాకు రైతుల సంక్షేమమే టుబాకో బోర్డ్ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలోనూ, గుంటూరు జిల్లాలోను పొగాకు సాగు ప్రారంభం గురించి వివరించారు. పొగాకు పంట అనిశ్చితను తొలగించడానికి, మార్కెటింగ్ సుస్థిరత కోసం రైతులు, విధాన కర్తలు, పాలసీ మేకర్స్, ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు అందరి కృషితో 1975 టుబాకో బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమంలో భాగంగా పొగాకు రైతుల సహజ మరణానికి 50 వేల రూపాయలు, ప్రమాదవశాత్తు మరణిస్తే లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఆడపిల్లల ఉన్నత విద్య కోసం "బేటీ పఢావో" పథకం కింద ఆర్థిక సహాయం, ఎంబిబిఎస్, ఐఐటి, ఐఐఎఫ్ వంటి కోర్సులకు కూడా సహాయం చేస్తున్నామని వివరించారు. పొగాకు రైతుల ఆత్మవిశ్వాసాన్ని పెంచడం కోసం పొగాకును "సిన్ క్రాప్" నుండి "డి-మెరిట్ క్రాప్" గా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు పురందరేశ్వరి కృషి వలన మార్చడం జరిగిందన్నారు. రైతులకు మూడు సంవత్సరాలకు ఒకసారి రిజిస్ట్రేషన్ విధానం ఏప్రిల్‌లో ప్రారంభించామనీ, త్వరలో ట్రేడ్ రిజిస్ట్రేషన్‌కు అమలు చేయుటకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. పొగాకు రైతుల పిల్లలకు నైపుణ్యాభివ ృద్ధి కార్యక్రమాలు, విద్యా రుణాల చెల్లింపు కాలాన్ని మూడు విడతల నుండి ఐదు విడతలకు పెంచారన్నారు. రైతులకు ఎస్ఎంఎస్ ద్వారా మార్కెట్ ధరలు, క్లస్టర్ సమాచారం అందిస్తున్నామని, ఆక్షన్ ప్లాట్‌ఫామ్‌లలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచామన్నారు. మౌలిక సదుపాయాల మెరుగుదల, వేలం కేంద్రాల్లో రైతులకు, కొనుగోలుదారులకు సౌకర్యాల అభివ ృద్ధి, పరిశోధనలను సమన్వయంతో పొగాకు రైతులకు మరింత ప్రయోజనం కలిగించేలా పొగాకు బోర్డు క ృషి చేస్తుందన్నారు. ఐసీఎఆర్ – ఎన్ఐఆర్సీఎ డైరెక్టర్ డా. ఎం శేషు మాధవ్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తి మరింత స్థిరంగా, దీరికాల మునుగడకు గతంలో సిటిఆర్ఐ ప్రస్తుతం ఎన్ఐఆర్సీఎ పొగాకు బోర్డు ప్రకారంతో నిరంతరం పరిశోధనలు చేస్తుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉత్తమ సాగు పద్ధతులు, యాంత్రీకరణ, సోలార్, ఎల్పిజి ద్వారా క్యూరింగ్ చేసే విధానాలను వినియోగంలోకి తీసుకొస్తున్నామన్నారు. భారతదేశం పొగాకు వ్యాపారం, అభివ ృద్ధి, వ ృద్ధిలో విదేశీ ఎగుమతులను పొందడానికి పూర్తిస్థాయిలో ఎన్ఐఆర్సీఎ పరిశోధన సంస్థ మద్దతిస్తుందన్నారు.

ఇందులో భాగంగా బ్యారన్ రెమ్యూనరేషన్ యాప్, టుబాకో బోర్డు నూతన వెబ్ సైట్, 2026 డైరీ ని ఆవిష్కరించారు. పొగాకు ఉత్తమ రైతులను వ్యాపారులను సన్మానించారు.

### సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు

ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు డైరెక్టర్ (ఆక్షన్) శ్రీనివాస్, డైరెక్టర్ డి వేణుగోపాల్, ఇండియన్ అసోసియేషన్ సెక్రటరీ వై. అంకమ్మ చౌదరి, టొబాకో బోర్డు మాజీ చైర్మన్లు, సభ్యులు, ఆంధ్రప్రదేశ్, రైతులు, వ్యాపారులు, ట్రేడర్లు పాల్గొన్నారు.

# ప్రజాపరిపాలనకు జగన్ అనర్హుడు

మొదటి పేజీ తరువాయి



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా పరిపాలనకు అనర్హుడని, ప్రజలు తగిన బుద్ధి చెప్పినా ఆయన విధానం మారలేదని శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ తీవ్రంగా విమర్శిం చారు. గురువారం మండలంలోని రెంటపాళ్ళ గ్రామంలో ప్రభుత్వ రాజముద్ర తో ఉన్న పాస్ పుస్తకాలను రైతులకు సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ, తెదేపా పల్నాడు జిల్లా అధ్యక్షులు జాన్ సైదా లు అందించారు. ఈ సందరరేగా శాసనసభ్యులు కన్నా మాట్లాడుతూ... రాష్ట్రంలో అందరి ఆస్తులు ,హక్కులు తనవేనని భావించిన జగన్ ఆరాచక పాలనకు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. జగన్ రెంటపాళ్ల పర్యటన లో రప్పా రప్పా నరుకుతం ఫ్లకార్డులతో ప్రదర్శన చేశారని,అధికారంలోకి వస్తే తలలు నరుకుతం అనే వ్యాఖ్యలు సరికాదన్నారు.పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ జాన్ సేన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందన్నారు. ఇచ్చిన ప్రతి వాగ్దానాలు అమలు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది అన్నారు. ఆర్డీవో రమణాకాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో 570 పాస్ పుస్తకాలు మంజూరయ్యాయని, వాటిని పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు,తహసిల్దార్ చక్రవర్తి, ఆర్ఐ బోసుబాబు, రెవిన్యూ, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### రెంటపాళ్ళ గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక..

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేందుకు క ృషి చేస్తానని శాసనసభ్యులు లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదికను రెంటపాళ్ళ లో నిర్వహించారు. ఈ సందరరేగా స్థానికులు రైతుల నుండి సమస్యలతో కూడిన అర్జీలను ఆయన స్వీకరించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోమటినేని శోభారాణి, వివిధ హోదాల్లో వున్న ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పది విద్యార్థులు 100 రోజుల ప్రణాళికను విధిగా పాటించాలి

**– జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం బాషా**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం బాషా పెద కాకాని మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనిగండ్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంబూరు లను తనిఖీ చేశారు ఈ సందర్భంగా నంబూరులోని ఉన్నతపాఠశాలలో జరుగుతున్న ఒకటి నుండి పది తరగ తుల విద్యార్థులను పరిశీలించారు ప్రతి తరగతిలో విద్యార్థుల నోటుబుక్స్, విద్యార్థుల సామర్థ్యాలు, మూడు,నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులకు జి ఎఫ్ ఎల్ ఎన్ పరిశీలించారు పదవ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు జరుగుతున్న 100 రోజుల ప్రణాళిక అమలు తీరును పరిశీలించి విద్యార్థులు మరియు ఉపాధ్యాయ సమావేశం ఏర్పాటు చేశారు 10వ తరగతి విద్యార్థులు ఒక్కరు కూడా గైర్హాజరు కాకుండా తరగతులకు హాజరయ్యే విధంగా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని అన్నారు 10వ తరగతి విద్యార్థులకు స్లిప్ టెస్ట్ లు నిర్వహించిన రోజునే మార్కులు వారికి తెలియజేసి వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ వారి ఆదేశాలతో జిల్లాలోని అన్ని ప్రభుత్వపాఠశాలలో నేటి నుండి 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారమును అందించాలని,ఈ విద్యా సంవత్సరం గతానికి భిన్నంగా జనవరి నుండిఅల్పాహారం అందించడం పట్ల జిల్లా కలెక్టర్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అదే విధంగా 10వ తరగతి విద్యార్థులకు విద్యాజ్యోతి పుస్తకాలు కూడా వచ్చి ఉన్నాయని వాటిని కూడా ఆయా పాఠశాలకు పంపించనున్నామని అన్నారు పాఠశాలలో అమలవు తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనాన్ని పరిశీలించి సంత ృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నంబూరి తిరుపతిరావు, నంబూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గట్టు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు గుంటూరు పాత బస్టాండ్ లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి పదో తరగతి విద్యార్థులకు నేటి నుంచి అమలు అవుతున్న అల్పాహారమును లాంఛనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఖుద్దుస్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హవీలా పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ మహోత్సవ్ జాతీయ స్థాయి క్రికెట్ చాంపియన్‌షిప్ విజేతగా ఎంబీయూ



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 19వ ఎడిషన్ విజ్ఞాన్స్ మహోత్సవ్%--%2కే26లో భాగంగా జరిగిన జాతీయ స్థాయి క్రికెట్ చాంపియన్‌షిప్‌లో తిరుపతికి చెందిన మోహన్‌బాబు యూనివర్సిటీ (ఎంబీయూ) జట్టు విజేతగా నిలిచింది. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ హాజరై ఇరుజట్ల ఆటగాళ్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన టాస్ వేసి ఫైనల్ మ్యాచ్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఫైనల్‌లో విజయవాడకు చెందిన సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీతో తలపడిన మోహన్‌బాబు యూనివర్సిటీ జట్టు ఉత్కంఠభరితమైన పోరులో 6 పరుగుల తేడాతో విజయం సాధించి చాంపియన్స్‌గా అవతరించింది. చివరి ఓవర్ల వరకు ఉత్కంఠ కొనసాగిన ఈ మ్యాచ్ ప్రేక్షకులను అలరించింది. ఈ జాతీయ స్థాయి క్రికెట్ చాంపియన్‌షిప్‌లో విజేతలుగా నిలిచిన జట్లకు ఫిబ్రవరి 7వ తేదీన జరిగే విజ్ఞాన్స్ మహోత్సవ్%--%2కే26 ముగింపు వేడుకల్లో ప్రశంసా పత్రాలు, మెడల్స్‌తో పాటు నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ జాతీయ స్థాయి క్రికెట్ చాంపియన్‌షిప్‌లో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతిభావంతమైన జట్లు పాల్గొనడం విశేషమని తెలిపారు. విజ్ఞాన్స్ మహోత్సవ్%--%2కే26లో భాగంగా నిర్వహించిన ఈ క్రీడా పోటీలు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, జట్టు సమన్వయాన్ని పెంపొందించేందుకు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డైరెక్టర్, కోచ్‌లు, మెంటర్లు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని మ్యాచ్‌ను ఉత్సాహంగా తిలకించారు.

# వివేక ఫాస్టర్ స్కూల్ నందు ఘనంగా మదర్స్ డే కార్యక్రమం

**పొన్నూరు, మేజర్ న్యూస్:** స్థానిక వివేకా ఫాస్టర్ స్కూల్ నందు శుక్రవారం మదర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది . డైరెక్టర్ యు. సుకుమార్ బాబు మాట్లాడుతూ మదర్స్ డే ప్రతి బిడ్డకు ప్రత్యేకమైన రోజు అన్నారు. సంవత్సరంలో ఈ ప్రత్యేకమైన రోజు ప్రతి బిడ్డకు,తల్లికి పండుగ రోజు. తల్లులకు గౌరవం ఇవ్వడానికి మాత ృ దినోత్సవాన్ని జరుపుకోవాలని దీని యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. పిల్లలు తల్లి పాదాలను కడిగి ఆశీర్వాదం అందుకున్నరు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునియులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# యువత సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి



**మంగళగిరి, మేజర్ న్యూస్:** యువత సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ (ఎన్ఎస్ఎస్) ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్ బాబు పేర్కొన్నారు. 2024–25 విద్యా సంవత్సరానికి గాను డిసెంబర్ 30న ఆచార్య నాగార్జున యూనివర్శిటీలో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో నిర్మల ఫార్మసీ కళాశాల విద్యార్థులు విశ్వవిద్యాలయ స్థాయిలో అవార్డులు దక్కించుకున్నారు. ఈ మేరకు బి. ఫార్మసీ 4వ సంవత్సరం చదువుతున్న బి. సంజన, సిహెచ్ కార్తికేయ శ్రీరామ్ ను శుక్రవారం కళాశాల యాజమాన్యం అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా రేఖా నరేష్ బాబు మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు, అధ్యాపకులు, వాలంటీర్ల సహకారంతోనే ఈ విజయం సాధ్యమైందని అవార్డులు అందుకున్న విద్యార్థులు తెలిపారు. అవార్డులు అందుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. అభినందించిన వారిలో కళాశాల అధ్యక్షులు సిస్టర్ డాక్టర్ యు. సౌరి, సెక్రటరీ, కరస్పాండెంట్ సిస్టర్ నిర్మల జ్యోతి, ప్రిన్సిపల్ డాక్టర్ బి పాములు రెడ్డి, పలువురు అధ్యాపకులు ఉన్నారు.



# వైద్యులు ఆసుపత్రికి పేరు తీసుకురావాలి

**– జిజిహెచ్ సూపరిం డెంట్ డాక్టర్ రమణ యశస్వి**

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిం డెంట్ డాక్టర్ రమణ యశస్వి ని కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసినట్లు డాక్టర్ రమణ నాయక్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణ మాట్లాడుతూ అందరూ కలిసి ఆసుపత్రికి పేరు తెచ్చే విధంగా క ృషి చేయాలని ఆ విషయంలో నా సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు డాక్టర్ రమణ నాయక్ మాట్లాడుతూ మేము పేదవారికి సహాయం చేసేందుకు, ఇక్కడికి వచ్చిన రోగులకుమంచి వైద్యం అందించేందుకు క ృషి చేస్తామని మా సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు.



# 'నక్ష' కార్యక్రమం పై అవగాహన

**మంగళగిరి మేజర్ న్యూస్:** ఎంటీఎంసీ కార్యాలయంలో సచివాలయ అడ్మిన్, పంచాయితీ సెక్రటరీలు, విలేజ్ సర్వేయర్లు, ల్యాండింగ్ కార్యదర్శులతో శుక్రవారం నక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ అలీమ్ బాషా మాట్లాడుతూ నక్ష వల్ల నగర పాలక సంస్థ పరిధిలో ఆస్తుల వివాదాలకు అవకాశం ఉండబోదని. భూ రికార్డుల డిజిటలైజేషన్తో ప్రజలకు వారి వారి ఆస్తులపై హక్కు దక్కుతుందన్నారు. నక్ష సర్వేతో ఇకపై భూమి రికార్డులు పారదర్శకంగా అందరికీ అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. నక్ష కార్యక్రమం పైలెట్ ప్రాజెక్టు ఎంపిక చేసిన 10 నగరపాలక సంస్థల్లో ఎంటీఎంసీ ఒకటని, ముందుగా ప్రభుత్వ భూముల సర్వే చేపట్టడం జరిగిందన్నారు. నగర ప్రజలు నక్ష సర్వేపై అపోహలు పెట్టుకోవద్దని, ఆస్తులను పక్కాడా డిసైడ్ చేసి పట్టాలు ఇవ్వడానికి సర్వే జరుగుతోందన్నారు. ఈ ప్రక్రియను ఎటువంటి అవకతవకలు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో డిసిపి అశోక్ కుమార్, ఏసిపి, సర్వేయర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, నచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్‌పై దాడి

**– పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు**

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మాట్లాడేందుకు సెల్ ఫోన్ ఇవ్వలేదని ఆగ్రహించిన ఓ యువకుడు ఆటో డ్రైవర్ పై దాడికి పాల్పడ్డాడు. సేకరించిన వివరాల మేరకు... మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి కాజ గ్రామానికి చెందిన ఓ యువకుడు ఆటో నడుపుకుంటూ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం నగరంలోని బస్టాండ్ సెంటర్ వద్దకు వచ్చి తన ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకునేందుకు వేచి చూస్తున్నాడు. అదే సమయంలో నగరంలోని పాత మంగళగిరి కి చెందిన ఓ యువకుడు ఆటో డ్రైవర్ వద్దకు వచ్చి తాను తన స్నేహితుడితో మాట్లాడేందుకు సెల్ సెల్ ఫోన్ ఇవ్వాలని అడిగాడు. ఆటో డ్రైవర్ సెల్ ఫోన్ ఇచ్చేందుకు నిరాకరించాడు. దీంతో ఆగ్రహించిన యువకుడు ఆటో డ్రైవర్ పై దాడికి పాల్పడ్డాడు. అదే సమయంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ ఆటో డ్రైవర్ పై దాడికి పాల్పడిన యువకుడిని అదుపులోకి తీసుకొని పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించాడు. అయితే పోలీస్ స్టేషన్ లో సైతం యువకుడు ఆటో డ్రైవర్ పై మరోసారి దాడికి పాల్పడడం కొసమెరుపు. ఆటో డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# శంకర్ విలాస్ బ్రిడ్జి పనులు

- మంత్రి పెమ్మసాని

# అనుకున్న సమయంలోనే పూర్తవుతాయి





**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** గుంటూరులో నిర్మితమవుతున్న శంకర్ విల్లాస్ బ్రిడ్జ్ పనులు అనుకున్న కాలవ్యవధిలోనే పూర్తవుతాయని కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, బ్రిడ్జ్‌కు సంబంధించి జిజిహెచ్ వైపు నిర్మాణంలో భాగంగా 9 పిల్లర్ల నిర్మాణం ఇప్పటికే పూర్తయిందని, తాను స్వయంగా ఈ ప్రాంతాన్ని పరిశీలించామని తెలిపారు. అవసరమైన టెక్నికల్ క్లియరెన్సులు ఇప్పటికే పొందామని, సౌత్ సెంట్రల్ రైల్వే నుంచి మరో రెండు మూడు రోజుల్లో తుది అనుమతి రానుందని చెప్పారు. క్లియరెన్స్ వచ్చిన వెంటనే 10-15 రోజుల్లో భారీ క్రేన్లు వచ్చి సెంటర్ పార్ట్ తొలగింపు పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న పిల్లర్ల వద్ద ఉన్న కొద్ది షాపుల విషయంలో ఇప్పటికే మేయర్, కమిషనర్ చర్చలు జరిపారని, మిగిలిన వారితో తాను కూడా మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ల్యాండ్ అక్విజిషన్ కారణంగా పనులు ఆగే పరిస్థితి లేదని, ఇంకా రెండు నెలల్లో అన్ని అంశాలు క్లియర్ అవుతాయని స్పష్టం చేశారు.ఇది అసలు రూ.100 కోట్ల ప్రాజెక్ట్ అని, ఎస్కలేషన్, ల్యాండ్ అక్విజిషన్, కంపెన్సేషన్ కలిపి మొత్తం వ్యయం సుమారు రూ.160 కోట్ల వరకు ఉంటుందని వివరించారు. మున్సిపల్ కార్పొరేషన్ ఖర్చులు కూడా రాష్ట్ర ప్రభుత్వ ఖర్చులుగానే పరిగణించాలని తెలిపారు. రైల్వే అనుమతులు లేకుండా పనులు జరిగాయన్న ఆరోపణల్లో వాస్తవం లేదని, రైల్వే అధికారులతో అనేక సమావేశాలు నిర్వహించి అన్ని అనుమతులు పొందామని చెప్పారు. రైల్వే బోర్డు సమావేశం జనవరి 10 లేదా 14న జరగనుందని, ఆ తర్వాత చిన్నచిన్న భూసంబంధ సమస్యలు కూడా పూర్తిగా క్లియర్ అవుతాయని తెలిపారు. అండర్‌పాస్ అవసరాన్ని ద ృష్టిలో ఉంచుకొని యూ -షేప్ పిల్లర్లతో ప్రత్యేక డిజైన్ రూపొందించామని, భవిష్యత్తులో అండర్‌పాస్‌కు అవకాశం ఉండేలా 60 అడుగుల గ్యాప్ ఉంచామని వివరించారు. ఈ ప్రాజెక్ట్‌ను జూలై 27, 2025న ప్రారంభించామని, జూలై 27, 2027 నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ బ్రిడ్జ్‌ను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు కొంత సహనం, నమ్మకంతో సహకరించాలని కోరారు. ఈ పరిశీలనలో గుంటూరు తూర్పు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేలు మొహమ్మద్ నశీర్ అహ్మద్, గల్లా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని), గుంటూరు ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా బిజెపి అధ్యక్షులు తిరుపతిరావు, జిఎంసి కమిషనర్ పులి శ్రీనివాసులు, జీఎంసీ ఈ ఈ సుందర్ రామి రెడ్డి, సిటీ ప్లానర్ రాంబాబు,ఆర్-బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విశ్వనాథ రెడ్డి, పలువురు నగర కార్పొరేటర్లు, కూటమి ప్రభుత్వ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## హెచ్‌సీఎల్ కంపెనీలో ఎంఏఎం కళాశాల విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక కేసానుపల్లి లోని ఎం.ఏ.ఎం ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విద్యార్థిని అనిత, ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశా లలో నిర్వహించిన ఆఫ్ క్యాంపస్ ఎంపిక ప్రక్రియలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ సంస్థలో నెట్వర్క్ ఇంజినీర్గా ఎంపికయ్యారు అని కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య తెలిపారు. ఈ సందరరేగా కళాశాల చైర్మన్ మేదరమెట్ల శేషగిరిరావు మాట్లాడుతూ రూ. 3 లక్షల వార్షిక వేతనంతో ప్రతిష్టాత్మక సంస్థలో ఉద్యోగం సాధించడం గర్వకారణం అని తెలిపారు. విద్యార్థులు ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన నైపుణ్యాలు పొందేలా కళాశాల ప్రాంగణంలో నిపుణుల ద్వారా శిక్షణా కార్యక్ర మాలను నిర్వహిస్తున్నామని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డా. సాదినేని రామారావు తెలిపారు. కళాశాల విభాగాధిపతులు, అధ్యాపక బ ృందం అనితకు అభినందనలు తెలిపారు.

# 4న కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కాలర్ షిప్‌ల ప్రదానోత్సవం

కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ ఈ.వి.నారాయణ



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** నేటి సమాజంలో ఉన్న ఆర్థిక సామాజిక అసమానతలను తగ్గించాలంటే విద్య ఒక్కటే మార్గమని, ఈ విద్యను బడుగు ,బలహీన వర్గాలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వాలతో పాటు సేవా సంస్థలు కూడా ముందుకు వస్తే సమాజాభివ ృద్ధి వేగం మరింతగా పుంజుకుంటుందని కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ ఈ.వి.నారాయణ అన్నారు. శు క్రవారం ఉదయం స్థానిక బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓ సమావేశం మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2005లో మరో ముగ్గురు తో కలిసి తాను ప్రారంభించిన కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఒక లక్ష రూపాయలు బ్యాంకులో ఫిక్స్ డు డిపాజిట్ గాఉంచి దాని నుంచి వచ్చే వడ్డీని కుల మతాలకతీతంగా ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ రావడం జరిగిందన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు ఈ 20 సంవత్సరాల లో ఫిక్స్ డిపాజిట్ సొమ్ము 2 కోట్ల పాతిక లక్షల రూపాయలకు చేరడం ,అలానే రెండు తెలుగు రాష్ట్రాల నుండి వస్తున్న ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు 2 కోట్ల పది లక్షల రూపాయలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం జనవరి 4వ తేదీ (ఆదివారం) గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం ,వెనిగండ్ల గ్రామ శివారులో గల కౌండిన్యపురంలోని కౌండిన్య ఐఏఎస్ అకాడమీ భవనంలో ఉదయం తొమ్మిది గంటల నుండి జరిగే పేద విద్యార్థినీ విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టడంలో భాగంగా సుమారు 500 మంది విద్యార్థులకు దాదాపు 20 లక్షల రూపాయలు స్కాలర్ షిప్ లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు . ఈ విద్యార్థులు పదో తరగతి నుండి నుండి పిహెచ్ .డి వరకు తమ విద్యను కొనసాగిస్తున్నారని డాక్టర్ ఈ. వి .నారాయణ తెలిపారు. స్కాలర్ షిప్ ల ప్రదానోత్సవ కార్యక్రమానికి కేంద్ర కమ్యూనికేషన్ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా, రాజ్యసభ సభ్యులు శ్రీ పాకా వెంకట సత్యనారాయణ, రాష్ట్ర రెవిన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ మంత్రివర్యులు శ్రీ అనగాని సత్య ప్రసాద్ , పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ,మాజీమంత్రి, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, ట్రస్ట్ సభ్యులు పాల్గొంటారన్నారు.



## విద్యుత్ సమస్యల పరిష్కారమే ధ్యేయం

**వినుకొండ మేజర్ న్యూస్:** విద్యుత్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు శుక్రవారం వినుకొండ పట్టణం 1వ వార్డు పరిధిలోని కళ్యాణపురి కాలనీ మరియు సిద్ధార్థ నగర్‌లలో సుమారు 16 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన 100 %ఖఎ% 2 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను, నూతన విద్యుత్ లైన్లను ఆయన ప్రారంభించారు.పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా లో-వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా రూ.16 లక్షలతో అత్యాధునిక ట్రాన్స్‌ఫార్మర్లను అందుబాటులోకి తెచ్చామన్నారు. గత పాలకుల హయాంలో విద్యుత్ రంగం కుదేలైందని, సామాన్యులపై భారాలు మోపుతూ గతంలో పలుమార్లు కరెంట్ బిల్లులను విపరీతంగా పెంచడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్ , నిశంకర శ్రీనివాసరావు , నాయకులు,విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేగం కన్నా ప్రాణం మిన్న

మోటార్ వాహన తనిఖీ అధికారులు పి. పవన్, వంశీకృష్ణ





**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** ఈ నెల జనవరి 01 నుంచి 31 తేదీ వరకు 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. అందులో భాగంగా జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ తరపున రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు మరియు నిబంధనలపై మా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాన్ని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ చిలకలూరిపేట రోడ్ కేసనపల్లి నందు కాలేజీ విద్యార్థులకు రోడ్డు భద్రత మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్ర మంలో సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారి అధికారులు పి. పవన్ మరియు వంశీక ృష?, మాట్లాడుతూ రోడ్డు భద్ర ట్రాఫిక్ నిబంధన పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించినారు. హెల్మెట్, సీటు బెల్టు పెట్టుకోవాలని సిగ్నల్ లైట్స్ డబల్ లైన్స్ హైవే రకరకాల రోడ్లు గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. వేగంగా వెళ్ళటం గొప్పగా భావిస్తారు, కానీ కొన్ని సందరాల్లో అదే వేగం ప్రాణం తీస్తుందని చెప్పారు. భద్రత నియమాలు పాటిస్తే ప్రయాణం క్షేమంగా ఉంటుందన్నారు. విద్యార్థులకు ఈ దశలో నిర్వహించే అవగాహన సదస్సు వల్ల ఒక్క ప్రాణం రక్షించిన్న రోడ్లు భద్రత మాస ఉత్సవాలు లక్ష్యం నెరవేరినట్లేనని తెలిపారు. గుడ్ సమ్ రిటన్ లాస్ట్ గురించి వివరించారు. ట్రాఫిక్ నిబంధన గురించి అవగాహన తెలియజేస్తూ తమ కుటుంబాలకు అవగాహన కల్పించాలని సూచించారు. వాలంటీర్లు బాధ్యతాయుతమైన రహదారి వినియోగదారులుగా వ్యవహరించడానికి మరియు సాధారణ ప్రజలలో అవగాహనను వ్యాప్తి చేయడానికి కూడా వీలు కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల సిబ్బంది మరియు 285 మంది కాలేజీ విద్యార్థులు, పాల్గొన్నారు.

## కారంపూడి అంకాళమ్మకు కావటి మనోహర్ నాయుడు పూజలు

**కారంపూడి మేజర్ న్యూస్:** కారంపూడి వీర్ల అంకాళమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం గుంటూరు నగర మాజీ మేయర్ కావటి మనోహర్ నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంకాళమ్మ తమ కుటుంబ ఇలవేల్పు దేవత అన్నారు. మొక్కులు తీర్చుకునేందుకు తరచూ ఇక్కడికి వస్తామని ఆయన తెలిపారు. అనంతరం పలువురు నాయకులు ఆయనను శాలువతో సత్కరించారు. ఆలయ పూజారి వాసు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# కారంపూడి విద్యుత్ ఏఈగా రమణయ్య బాధ్యతల స్వీకారం



కారంపూడి మేజర్ న్యూస్:- కారంపూడి సెక్షన్కు నూతన విద్యుత్ సహాయ ఇంజనీర్ (ఏఈ) గా ఓగూరి రమణయ్య బాధ్యతలు స్వీకరించారు. గతంలో వినుకొండలో సబ్ ఇంజనీర్ గా పనిచేసిన ఆయన, పదోన్నతిపై ఇక్కడికి బదిలీ అయ్యారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. పలువురు స్థానిక నాయకులు, సిబ్బంది రమణయ్య ను కలిసి అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ చీఫ్ విప్ కు శుభాకాంక్షలు తెలిపిన వెల్లటూరు సీనియర్ నాయకులు



వినుకొండ మేజర్ న్యూస్: వినుకొండ నియోజకవర్గం లోని వినుకొండ పట్టణంలో వినుకొండ శాసనసభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులుకి వెల్లటూరు పట్టణంలోని సీనియర్ బేతపూడి వెంకటేశ్వర్లు పెంట్ల వెంకటేశ్వర్లు గంజి ఏడుకొండలు అన్నం క ృష్? ద్రోణాదుల మల్లికార్జున మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# కారంపూడిలో ద్విచక్ర వాహనం దగ్ధం



కారంపూడి మేజర్ న్యూస్:- కారంపూడిలో మద్యం మత్తులో ఓ యువకుడు తన బైక్ను తానే దగ్ధం చేసుకున్నాడని స్థానికులు తెలిపారు. ఈ ఘటనతో వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. శుక్రవారం అధికంగా మద్యం తాగిన యువకుడు మత్తులో బైక్పై పెట్రోలు పోసి నిప్పంటించాడన్నారు. దీంతో బైక్ దగ్ధమైంది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల చోరీ



కారంపూడి మేజర్ న్యూస్ :- కారంపూడి పట్టణ శివారులోని పొలాలలో 2 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు చోరీ ఐన ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగు చూసింది. నెహ్రూనగర్ ప్రాంతానికి చెందిన గంగయ్య కుంట, జగనన్న కాలనీలోని షేక్ జాన్ షకీలాకు చెందిన 25 హెచ్పీ, ముక్కు సోమయ్య కు చెందిన 16 హెచ్పీ ట్రాన్స్ ఫార్మర్లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. అందులోని కాపర్ వైర్లను దొంగిలించినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# వీరయ్య వర్ధంతిని పురస్కరించుకుని, స్వధారలో అన్నదాన కార్యక్రమం



తెనాలి, మేజర్ న్యూస్ : స్థానిక జెఎంజె కళాశాలకు చెందిన స్వధార్ శక్తి సదన్ లో ఆశ్రయం పొందుతున్న మహిళలు, యువతులు, చిన్నారులకు శుక్రవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కటకంశెట్టి చిన్న వీరయ్య 23వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం కుమారుడు కటకంశెట్టి ఏడుకొండలు, మల్లీశ్వరి దంపతులు ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. శక్తి సదన్ లో ఉంటున్న 70 మందికి అన్నదానం చేశారు. ప్రభుత్వ వైద్యశాల వద్ద చిన్నపాటి టిఫిన్ బండి నిర్వహించుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ఏడు కొండలు తన తల్లిదండ్రులు చిన వీరయ్య, అనసూర్యమ్మల జ్ఞాపకార్థం 23 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. గతంలో ఆస్పత్రిలో రోగులు వారి సహాయకులు ఉచితంగా అల్పాహారం పంపిణీ చేయడం, పేదలకు దుస్తులు, దుప్పట్లు అందజేయడం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సంవత్సరం శక్తి సదన్ లో మధ్యాహ్న భోజనం అందజేయడంతో పాటు ఇక్కడ ఆశ్రయం పొందుతున్న వారికి నెలలో ఒకరోజు అల్పాహారం తన టిఫిన్ బండి వద్ద నుండి పంపిస్తానని శక్తి సదన్ నిర్వాహకులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాటకాంశెట్టి ఏడుకొండలు, వారి కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు. తన తండ్రి సూచించిన దాని ప్రకారం తనకు ఉన్నంతలో ఇతరులకు సహాయం చేస్తున్నట్లు ఏడుకొండలు తెలియజేశారు. జన్మనిచ్చి, పెంచి, పెద్ద చేసిన తల్లిదండ్రులను ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని, వ ృద్ధాప్య దశలో వారిని జాగ్రత్తగా చూసుకోవాలని ఏడుకొండలు కోరారు. కుటుంబ సభ్యులు కటకంశెట్టి మల్లేశ్వరి, గోపిక ృష?, అనంతశెట్టి నిరంజన్ కుమార్, అనూరాధ, నంద, కావ్యాంజలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం: ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

## 3 నెలల్లో ప్రభుత్వం కొత్త పెన్షన్లు ఇస్తుంది.



వినుకొండ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. చీఫ్ విప్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్ లో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గంలోని ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వయంగా స్వీకరించారు. ప్రజా దర్బార్ కు 48 అర్జీలు రాగా వాటిలో కొన్ని పెన్షన్ల కోసం విన్నవించారు. అర్జీదారుల సమస్యలను ఓపిగ్గా ఆలకించిన ఆయన వారి సమస్యల పరిష్కారానికి భరోసా కల్పించారు. ఆయా సమస్యలకు సంబంధించిన అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి వారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రెవెన్యూ, పింఛన్లు, ఇళ్ల స్థలాలకు సంబంధించి ఎక్కువగా అర్జీలు వచ్చినట్లు తెలిపిన ఆయన వచ్చిన అర్జీలను వెంటనే ఆన్లైన్ చేసి వాటిని సంబంధిత అధికారులకు పంపించి పరిష్కారం అయ్యే విధంగా క ృషి చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుందని, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇవ్వనందని దరఖాస్తు చేసుకున్న ఇళ్ల స్థలాలు త్వరలో ఇవ్వటం జరుగుతుందని అందుకు సంబంధించిన కార్యాచరణ సిద్ధమవుతుందన్నారు. మూడు నెలల్లో ప్రభుత్వం నూతన పెన్షన్లు ఇస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

# ఏ ఎన్ యు లో ప్రారంభమైన ఉచిత శిక్షణ తరగతులు





గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగం ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత టై అండ్ డై శిక్షణ తరగతులు వ ృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో ప్రారంభించామని అని సి.ఎస్.ఆర్ డైరెక్టర్ డా.బి. భభిత తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమము నందు ఇప్పటివరకు 40 మంది నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎ.ఎన్.యూ ఇన్చార్జ్ రెక్టర్ ప్రొఫెసర్ ఆర్ శివరాం ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ,ముఖ్యంగా మధ్యతరగతి మహిళలకు ఇటువంటి ఉచిత శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మహిళలు వారి అభిరుచులకు తగినట్టుగా వస్త్రాలను డిజైన్ చేసుకోవడమే కాకుండా తోటి వారికి కూడా చేస్తూ అలాగే వ్యాపార ద ృక్పథంతో కూడా ఉత్పత్తి తయారు చేసి ఆర్థికంగా బలపడాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీ శిక్షణకే పరిమితం కాకుండా అవసరమైతే వారికి మార్కెటింగ్ నైపుణ్యాలపై కూడా అవగాహన కల్పించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ వారం రోజుల్లో భాతిక్, బ్లాక్ ప్రింటింగ్, స్క్రీన్ ప్రింటింగ్, డైయింగ్ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని శిక్షకురాలు రమా తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.ఆర్ సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎం. వెంకటరమణ, పరిశోధకులు కిషోర్ రెడ్డి, అపర్?, సూర్తి మరియు శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి నాటికి పైకస్ పార్కు ప్రారంభించాలి- కమీషనర్ అప్పలనాయుడు



తెనాలి, మేజర్ న్యూస్ : పాఠశాలల్లో మంచి వాతావరణం కల్పించడంతో పాటు విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు అవసరమైన సహకారం అందించాలని కమిషనర్ అప్పలనాయుడు సూచించారు. చెంచుపేటలోవి కెవిఎస్ఎం ఉన్నత పాఠశాలను కౌన్సిలర్లు మనసా రెడ్డితో కలిసి ఆయన శుక్రవారం సందర్శించారు. విద్యార్థుల ఆరోగ్యం, క్రమశిక్షణ, విద్యా ప్రగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం ఐతానగర్ లో నిర్మాణంలో ఉన్న పైకస్ పార్కు సందర్శించారు. పార్కులో జరుగుతున్న పనులను పరిశీలించారు. సంక్రాంతి నాటికి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పార్కులో ఆహ్లాదకర వాతావరణం ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఆయన వెంట ఇంజనీరింగ్ విభాగపు అధికారులు ఉన్నారు.

# ఈ పంట నమోదు వేగవంతం చేయండి




తెనాలి, మేజర్ న్యూస్ : సబ్ డివిజన్ పరిధిలోని వివిఏ, విహెచ్ ఏ లకు రబీ సీజన్లో రైతులకు అందించే కార్యక్రమాలపై శిక్షణా కార్యక్రమం శుక్రవారం తెనాలిలోని మార్కెట్ యార్డులో నిర్వహించారు. తెనాలి వ్యవసాయ సంచాలకులు ఆర్ విజయబాబు మాట్లాడుతూ రబీ సీజన్ కు సంబంధించి ఈ క్రాప్ బుకింగ్ వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ -పంట లో రబీ సీజన్ లో సాగు చేసే పంటలను సమీప రైతు సేవా కేంద్రాల ద్వారా నమోదు చేసుకోవాలని, రబీ సీజన్ లో సాగు చేసే మొక్క జొన్న, జొన్న పంటల యాజమాన్య పద్ధతులు గురించి అవగాహన కల్పించారు. జి ఏ పి పొలం బడి, పొలం పిలుస్తుంది కార్యక్రమాలపై సూచనలు అందించారు. కార్యక్రమంలో తెనాలి మండలం వ్యవసాయ అధికారి కె సుధీర్ బాబు, తెనాలి సబ్ డివిజన్ పరిధిలోని విఏఏలు, విహెచ్ ఏ లు, సీనియర్ అసిస్టెంట్ కె మోహన్ చౌదరి, సిబ్బంది, పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశము



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయి ఇసుక కమిటీ, పల్నాడు సమావేశం శుక్రవారం నరసరావుపేట లోని కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ మరియు చైర్మన్ అధ్యక్షత్వంలో శంకరణ్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగింది. ఈ సమావేశములో జిల్లాలో ప్రస్తుత ఇసుక అవసరాలు మరియు ప్రజలకు ఇసుకను అందించుటకు చేయవలసిన సమగ్ర కార్యచరణ గురించి వివరించడం జరిగింది. పల్నాడు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా గుర్తించిన డెసిల్టింగ్ పాయింట్లు, సెమీ-మెకానైజ్డ్ ఇసుక రీచులు మరియు సాదారణ ఇసుక రీచ్ ల ద్వారా ఇసుక ప్రజలకు అందించుటకు అవసర మైన చర్యలు తీసుకోవాలని సంబందిత సభ్యు లకు ఆదేశించారు. ఆదేవిదంగా జిల్లాలో చట్టవిరుద్దంగా ఎటువంటి ఇసుక తవ్వకాలు మరియు రవాణా జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సంబందిత శాఖలను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 4వ తేదీన వాజ్పేయి విగ్రహావిష్కరణ




**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** గుంటూరు లక్ష్మీపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన అటల్ బీహారీ వాజ్ పేయి విగ్రహాన్ని ఈ నెల 4న ఆవిష్కరిస్తున్నట్లు బీజేపీ నాయకులు వెల్లడించారు. అరండల్ పేట యోగీ భవన్లో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివన్నారాయణ, జిల్లా అధ్యక్షుడు తిరుపతి రావు, జూపూడి రంగరాజు మాట్లాడారు. ప్రజలకు స్ఫూర్తిని ఇచ్చే విధంగా విగ్రహాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ఉదయం 11 గం.లకు జరగనున్న ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ తాడువాయి రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బజరంగ్ రామకృష్ణ, తోట శ్రీనివాస్, దేసు సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం పెండింగ్ లో ఉన్న నిధులు మంజూరు చెయ్యండి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జడ్పీ సీఈవో జ్యోతి బస్ నరసరావుపేట ఎంపీడీవో కార్యాలయం నందు శుక్రవారం నియో జకవర్గానికి సంబంధించినటువంటి జడ్పీ నిధులు గురించి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మరియు జడ్పీ సీఈఓ, ఎంపీడీవో పాల్గొని నియోజకవర్గానికి సంబంధించినటు వంటి జడ్పీ పెండింగ్ ఉన్నటువంటి నిధుల్ని మంజూరు చేయాలని అలాగే రానున్న రోజుల్లో నియోజకవర్గా నికి జడ్పీ నిధులు కేటాయించా లని రైతులు వారి యొక్క పొలాలకు వెళ్ళేటటు వంటి రోడ్లకు సంబంధిం చినటువంటి నిధులు తరగతినా మంజూరు చేయా లని ఎమ్మెల్యే జెడ్పిసిఓ ని కోరడం జరిగింది. జడ్పీ సీఈఓ స్పందిస్తూ మార్చి కల్లా నియోజకవర్గంలో ఉన్నటువంటి సంబంధించినటువంటి రోడ్లు పూర్తి చేస్తామని నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ ప్రెసిడెంట్ బండారుపల్లి విశ్వేశ్వరరావు, గాద్పర్తి సురేష్, పాల్గొన్నారు.

## కొండవీడు ఎం ఎస్ ఎంఈ పార్క్ అభివృద్ధి అంశంపై సమీక్షా సమావేశం



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కొండవీడు గ్రామం, ఎడ్లపాడు మండలంలో ప్రతిపాదిత శ్రీ అగ్ని ఎం ఎస్ ఎంఈ పార్క్ అభివృద్ధి అంశంపై సమావేశం నిర్వహిం చిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా. ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ ప్రమోటర్ డా. శాస్త్రి ప్రాజెక్ట్ ప్రత్యేకత లను గురించి వివరించారు. గుంటూరులో సంస్థకు ఇప్పటికే నానో టెక్నాలజీ తయారీ యూనిట్ ఉండి ఇస్రో, డిఫెన్స్ వంటి సంస్థలకు సేవలు అందిస్తోందని తెలిపారు. ప్రతిపాదిత శ్రీ అగ్ని ఎం ఎస్ ఎంఈ పార్క్ ద్వారా సుమారు 30 నానో ఆధారిత ఎం ఎస్ ఎంఈ యూనిట్లు, దాదాపు 200 కోట్ల పెట్టుబడి మరియు సుమారు 1,500 మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. సమావేశానంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత శాఖల నుండి సాధ్యత నివేదికలు మరియు అంచనా వ్యయాలను సేకరించి తదుపరి జిల్లా పరిశ్రమల మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిట సమావేశాన్ని షెడ్యూల్ చేయాలని జనరల్ మేనేజర్, డీఐసీ కి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో శ్రీనివాస్ , జనరల్ మేనేజర్ డీఐసీ, సాగునీటి శాఖ, ఆర్&బి శాఖ అధికారు లు, జిల్లా రెవెన్యూ అధికారి రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు ఏపీఐఐసీ అధికారు లు ,ప్రాజెక్ట్ ప్రమోటర్ తరఫున డా.ఏ.బి. ఎస్. శాస్త్రి , మేనేజింగ్ డైరెక్టర్ ఆర్షధాతు గ్రీన్ నానోటెక్నా లజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వారి బృంద సభ్యులు ఏ. అజయ్ బాబు మరియు ఎన్. అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమా విద్యార్థుల ప్రతిభ



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక కేసానుపల్లి లోని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమా 2వ సంవత్స రం చదువుతున్న విద్యార్థులు రెండవ సెమిస్టర్ నందు ఉత్తమ ప్రతిభను కనపరిచినట్లు కళాశా ల ప్రిన్సిపాల్ డా. జి. నాగమల్లేశ్వర రావు తెలి యచేశారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నాగమల్లేశ్వర రావు మాట్లా డుతూ డిప్లొమా 2వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఇటీవల విడుదలైన రెండవ సెమి స్టర్ పరీక్షల ఫలితాల్లో వివిధ విభాగాలలో చదువుతున్న అనేకమంది విద్యార్థులు అద్బు తమైన పలితాలు సాధించారని పేర్కొన్నారు. వారిలో షేక్. జబీన్(87.7%), బి. ప్రశాంత్ (87.2%) మరియు కె. రాకేష్(86%) సి.యస్. సి విభాగంలో, వి.మహేష్ బాబు(80%) మరియు జి. మణికుమార్(78%) మెకానికల్ విభాగంలో, సి.గంగాధర్(77%) ఈ.సి.ఈ విభాగం నందు అత్యంత ప్రతిభ కనబరిచి కళాశాల టాఫర్స్ గా నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నాగ మల్లేశ్వర రావు తెలియ జేశారు. ఈ ఫలితాలు మా కళాశాల విద్యా ప్రమాణాలు, శిక్షణా మరియు బోధనా నిబద్ధతకు నిదర్శనం అని కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ షేక్ .కరీమ్ మొహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ డా. షేక్. మస్తాన్ షరీఫ్ తెలియజేస్తూ ఈ పలితాలు సాధించిన విద్యార్థుల కృషిని అభినం దిస్తూ వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో డిప్లొమా ఇంచార్జ్ డా. వి. ప్రవీణ్, అధ్యాపక సిబ్బంది మరియు డిప్లొమా విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన అధికారులు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని. చిన పాలెం , పెదపాలెం గ్రామాలలోని రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అధికారులు అందజేశారు. పెదపాలెం చినపాలెం గ్రామాల్లోని రైతులకు అడిషనల్ సిసిఎల్ఏ వెంకట మురళి , ఎంపీపీ షేక్ జబీన్ మండల టిడిపి అధ్యక్షురాలు కేసం నేని శ్రీ అనిత. , ఎమ్మార్వో ఐ సునీత తదితరులు పాల్గొని పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు.

## ఏఐసిటిఈ క్యూఐపి పీజి సాధించాన ఎన్ ఈ సి కళాశాల విభాగాధిపతి డా॥ బి. వేంకట శివ



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక నరసరావు పేట ఇంజనీరింగ్ కళాశాల మెకాని కల్ ఇంజనీరింగ్ విభాగము ప్రొఫెసర్ మరియు విభా గాధిపతి డాక్టర్ బి. వేంకట శివ ఐఐటీ భుబనేశ్వర్ నందు ఏఐసిటిఈ నిర్వహించిన రోబోటిక్స్ అండ్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అనే ప్రోగ్రాం ని విజయవం తంగా పూర్తి చేసి ఏఐసిటిఈ క్యూఐపి పీజి సాధించా రని కళాశాల పిన్సిపాల్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వ ర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి శివ మాట్లాడుతూ తనకు ఈ ఏఐసిటిఈ క్యూఐపి పీజి ప్రోగ్రాం ని చేయడానికి తగిన సహాయ సహకారాలను అందించిన తమ నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యానికి తాను ఎంతో రుణపడి ఉంటానని అన్నారు. అలాగే తనకి సకాలంలో తోడ్పాటు ను అందించిన కళాశాల పిన్సిపాల్ కి కృతజ్ఞతలను తెలియజేశారు. కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి మరియు సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు డాక్టర్ శివ ని అభినందిస్తూ నేర్చుకొన్న పరిజ్ఞానాన్ని తోటి అధ్యాపకుల మరియు విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. పిన్సిపాల్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, వైస్ పిన్సిపాల్ డాక్టర్ డి. సునీల్, వివిధ విభాగాధిపతులు మరియు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగపు అధ్యాపకులు డాక్టర్ శివని అభినందించారు.

## హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు జరిగే హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని టిటిడి హిందూ ధార్మిక మండల సభ్యులు చుండూరు ఉమామహేశ్వరరావు కోరారు .దేవస్థానం ఆవరణలో జరిగే హిందూ సమ్మేళన నుజయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంద నీ కార్యక్రమంనకు ప్రధాన వక్తలుగా ఆర్ఎస్ఎస్ ప్రాంత పర్యావరణ ప్రముఖు పుత్తూరు ఆదిశేషయ్య పాల్గొంటారన్నారు.రాష్ట్రీయ స్వయంసేవక ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా హిందూ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందన్నారు. హిందూ సంస్కృతి, హిందూ సమాజం నుచైతన్య పరిచేందుకు రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందన్నారు. హిందూ సమ్మేళనానికి హిందూ బంధువులు కుటుంబ సమేతంగా పాల్గొని ఐక్యతను చాటాలని కొనియాడారు. కార్యక్రమంలో పసుపులేటి గణేష్, ఏ వెంకటరావు ,సిహెచ్ వెంకటేశ్వర రెడ్డి, కే సుధీర్ ,అర్చకులు వేదాంతం రామచంద్ర, సాయి ఫణి, టీ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎంపీడీవో అసోసియేషన్ సభ్యులు



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా ఎంపీడీవో అసోసియేషన్ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా ఎంపీడీవో సభ్యులు శుక్రవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేయటం జరిగినది. ఈ సందర్భంగా 200 దుప్పట్లను తమ అసోసియేషన్ తరపున అందించారు. కలెక్టర్ వాటిని డీడీ కలిసి సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో అందించమని, ఆ కార్యక్రమానికి తాను హాజరు అవుతానని సూచించడం జరిగినది. కార్యక్రమంలో ఎంపీడీవోల అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఏ.దీప్తి, సుబ్రహ్మణ్యం, కార్యదర్శి .శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, సమతా వాణి, డేవిడ్ ప్రభాకర్, రమేష్, ఊహ రాణి, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలకు సిద్ధమవుతున్న గ్రౌండ్



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలో దోస్త్ వన్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహించే సంక్రాంతి సంబరాలకు సర్వం సిద్ధం. సంక్రాంతి సంబరాలకు సంబంధించి ఈనెల 11న జంపాల కళ్యాణమండపంలో దోస్త్ వన్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంతో ప్రారంభం కానున్నది. తదుపరి మండల గ్రామల లోని విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీల

## రెంటచింతలలో వాహనాల తనిఖీలు



**రెంటచింతల మేజర్ న్యూస్ :** రెంటచింతల మండలంలో ఎస్సై ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృత స్థాయిలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద వాహనాలను ఆపి డ్రైవింగ్ లైసెన్సులు, వాహన పత్రాలు, హెల్మెట్‌లు, ఇన్సూరెన్స్ వివరాలను పరిశీలించారు. నిబంధనలు పాటించని వాహనదారులకు హెచ్చరికలు జారీ చేసినట్లు ఎస్సై తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంతో పాటు ప్రజల భద్రత దృష్ట్యా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అవసరమైన అన్ని పత్రాలు వెంట తీసుకెళ్లాలని ఎస్సై సూచించారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే బూర్ల



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని రేపు జరగబోయే ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫేజ్ - 3 శంకుస్థాపన పనులపై, ప్రత్తిపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శుక్రవారం ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం జరిగింది. ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా.బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ... రహదారి నిర్మాణ పనులు సాధ్యవంతమైన త్వరగా పూర్తి అవుతుందని ఆకాంక్షించారు. నిర్మాణ పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ డివిజన్ కార్పొరేటర్లు, డివిజన్ & మండల పార్టీ ప్రెసిడెంట్లు, క్లస్టర్ & యూనిట్ ఇంచార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రిలో న్యాయవాదికి జరిగిన భీమా మోసంపై దర్యాప్తు జరిపించండి

మొదటి పేజీ తరువాయి

మేరకు శుక్రవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. గుంటూరు వారి తోట ప్రాంతంలో ఉన్న ఒక ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో న్యాయవాదికి జరిగిన బీమా మోసం పై దర్యాప్తు కమిటీని నియమించి వాస్తవాలను వెలికి తీసి , నిజ నిద్దరణ చేయాలని గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ని శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో న్యాయవాదులు కలిశారు. పేషెంట్ ఎప్పుడూ ఆసుపత్రిలో చేరకపోయినా, చేరినట్లు తప్పుడు రికార్డులు సృష్టించి, పేషెంట్ యొక్క ఆధార్, పాన్ కార్డు వివరాలను అక్రమంగా సేకరించి, భీమా కంపెనీలకు తప్పుడు క్లెయిమ్‌లు సమర్పించి భీమా మొత్తాన్ని కాజేసినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఈ అంశానికి సంబంధించిన వివరాలు ది. 30-12-2025న ఓ దినపత్రికలో వార్తా కథనంగా కూడా ప్రచురితమయ్యాయని పేర్కొన్నారు. ఈ ఘటనలో బాధితుడు కూడా గుంటూరు బార్‌లో ప్రాక్టీస్ చేస్తున్న ఒక అడ్వకేట్ కావడం మరింత ఆందోళన కలిగించే విషయమని అన్నారు. ఒక అడ్వకేట్‌కే ఈ విధంగా మోసం చేయగలిగితే, న్యాయ పరిజ్ఞానం లేని సామాన్య ప్రజలను ఈ ఆసుపత్రి సిబ్బం ఏ స్థాయిలో మోసం చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చని వ్యాఖ్యానించారు. ఇది కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన అంశం కాదని, ప్రజలను మోసం చేస్తూ, భీమా కంపెనీలను దోచుకొని భీమా డబ్బులను అక్రమంగా సంపాంచే ఒక వ్యవస్థాత్మక నేరంగా ఇది కనిపిస్తున్నదని తెలిపారు. ఇలాంటి అక్రమ చర్యలు ప్రజారోగ్య వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని హెచ్చరించారు. అందువల్ల, ప్రజాహితం దృష్ట్యా సంబంధిత ప్రైవేట్ ఆసుపత్రిపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఆసుపత్రిని మూసివేయాలని, అలాగే ఈ వ్యవహారంలో భాగమైన డాక్టర్ల మెడికల్ లైసెన్సులు / సర్టిఫికెట్లను రద్దు చేయాలని కలెక్టర్ ని కోరినట్లు న్యాయవాదులు తెలిపారు. ఈ వ్యవహారాన్ని పోలీస్ శాఖ, మెడికల్ కౌన్సిల్, భీమా నియంత్రణ సంస్థల దృష్టికి కూడా తీసుకెళ్లి, ప్రజలకు న్యాయం జరిగే వరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

## గంజాయి గురించి 112 ఫోన్ చేయండి

- సౌత్ డిఎస్పి భానోదయం
- టిడ్కో గృహాల్లో పోలీసుల కార్డన్ & సర్చ్



**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ :** గంజాయి అమ్మేవారి గురించి... త్రాగే వారి గురించి తెలిస్తే 112 కి ఫోన్ చేసి పోలీసులకు తెలియజేయాలని గుంటూరు సౌత్ డిఎస్పి జి భానోదయ కోరారు. గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలమేరకు సకల్పం కార్యక్రమములో భాగముగా శుక్రవారం నల్లపాడు పోలీసు స్టేషన్ పరిధిలోని అడవి తక్కెళ్ళపాడు టిట్కో గృహాలు ప్రాంతంలో గంజాయి, మారక ద్రవ్యాల నివారణ, ప్రజల అవగాహన నిమిత్తము కార్డన్ & సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఆపరేషన్ డి.ఎస్.పి భానోదయ ఆధ్వర్యములో నిర్వహించడం జరిగినది. ఆపరేషన్ లో మొత్తం 84 మంది పోలీసు సిబ్బందితో 08 పార్టీలుగా చేసి నిర్వహించడము జరిగినది. పోలీసు సిబ్బంది తనిఖీలో మొత్తం 450 వాహనాలను పరిశీలించి, వాటిలో సరైన పత్రాలు లేని 13 మోటార్ సైకిళ్లు, 1 కారు స్వాధీనం చేసుకోవడమైనది. 59 వాహనాలకు పత్రాలు సరిగ్గా లేనందున వారికి రూ.59,975/- చలానాలు విదించడం జరిగినది. ఈ ఆపరేషన్ లో బాడీ వేర్న్ కెమెరా లు, ఫింగర్ ప్రింట్ డివైస్ లను మరియు డ్రోన్ లను ఉపయోగించి రౌడీ షీటర్ లను మరియు సస్పెక్ట్ షీటర్ లను మరియు ఇదివరకు గంజాయి కేసులలో ఉన్నటువంటి ముద్దాయిలను విచారించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వటము జరిగినది.కార్యక్రమంలో నల్లపాడు స్టేషన్ సీఐ వంశీధర్, ప్రత్తిపాడు సిఐ శ్రీనివాసరావు, వట్టిచెరుకూరు స్టేషన్ సీఐ రామనాయక్, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రాజముద్ర తో కూడిన పాస్ పుస్తకాల పంపిణీ, ముఖ్య అతిథిగా ప్రత్తిపాటి





**యడ్లపాడు మేజర్ న్యూస్ :** రాష్ట్రమే తన జాగీర్ అన్నట్టు తలతిక్క నిర్ణయాలు తీసుకున్న జగన్ వైఖరిని, వారసత్వంగా తమకు సంక్రమించిన భూముల పాసుపుస్తకాలు, సర్వేరాళ్లపై తన బొమ్మలు వేసుకోవాలన్నఆయన ప్రచారపిచ్చిని ప్రజలు భరించలేకపోయారని, అందుకే సమయం చూసి వైసీపీని సాగనంపారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు.ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఉన్నవ రైతాంగానికి కూటమినాయకులతో కలిసి కొత్త పాసుపుస్తకాలు అందచేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుల్ని ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడుతూ భూముల హద్దులకు సంబంధించిన పూర్తి సమాచారంతో పాటు, మ్యాప్ తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల్ని ప్రభుత్వ రాజముద్రతో రైతాంగానికి అందించాలన్న చంద్రబాబు నిర్ణయం తిరుగులేనిదని ప్రత్తిపాటి పేర్కొన్నారు. భవిష్యత్ లో కూడా భూ యజమానులకు ఎలాంటి సమస్యలు రాకుండా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా వ్యవహరించిందన్నారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో అధికారులు అన్ని వివరాలు, భూమి హద్దుల్ని తెలిపే మ్యాప్ తో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల్ని అందచేస్తున్నారని, గతంలో ఉన్న రెండు పాసు పుస్తకాల స్థానంలో ఒక్కటే అందచేస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఎవరైనా కొత్త పాసుపుస్తకం పోగొట్టుకుంటే స్థానిక సచివాలయం ద్వారా మరలా నకలు పాసుపుస్తకం పొందవచ్చన్నారు. జగన్ ప్రచారపిచ్చి.. ల్యాండ్ టైటిల్ యాక్ట్ పై ఆయన మోజే. వైసీపీని వాస్తవాలకు దూరం చేసి, 11 స్థానాలకు పరిమితం చేసిందని ప్రత్తిపాటి తెలిపారు. ప్రతి పథకం. ప్రతి కార్యక్రమంలో తన ఫోటోలే ఉండాలనే పిచ్చితో పాటు. భవనాలకు పార్టీ రంగులు వేయాలనే మరో నిర్ణయమే జగన్ కు చేటుచేసి, ఇప్పుడు ప్యాలెస్ లకు పరిమితం చేసిందని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. పూర్వీకుల నుంచి వారసత్వంగా సంక్రమించిన భూముల్లో వేలు పెట్టి, ప్రజల ఆస్తులు, ప్రభుత్వ భూముల్ని కాజేయాలని చూసినందుకే వైసీపీ భారీ మూల్యం చెల్లించుకుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జగన్ బొమ్మతో సర్వే రాళ్లు తయారుచేసినవారు, అన్నివిధాల నష్టపోయి, రోడ్ల పాలు అయ్యారని ప్రత్తిపాటి చెప్పారు. జగన్ మాదిరిగా ఎన్టీఆర్, చంద్రబాబు ఫోటోలు ఉండాలనే ఆలోచన చేయకుండా కూటమిప్రభుత్వం సర్కార్ రాజముద్రతో పాసు పుస్తకాల పంపిణీ చేపట్టడం నిజంగా ప్రజలు గర్వించే విషయమన్నారు. అడగకుండానే తమకు మంచి చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని, అప్పుడే వారికి, రాష్ట్రానికి శ్రేయస్కరమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ప్రతి రోజూ పండగనేలా చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజలకోసం పనిచేస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. నిన్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికితే, నేటి నుంచి 9వ తేదీవరకు కొత్త పాసు పుస్తకాల పంపిణీతో రైతు కుటుంబాల్లో సంతోషం నింపిందన్నారు. ఇది ముగేసేలోపు ప్రజల ముంగిటకు ప్రభుత్వం సంక్రాంతి సంతోషాల్ని తీసుకెళుతుందన్నారు. అనంతరం గుంటూరు మిర్చి మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్రా అప్పారావు మాట్లాడుతూ నాకు పదవి రావటానికి కారణం మా ప్రియతమ నాయకులు ప్రత్తిపాటి పుల్లారావు కు హృదయ పూర్వక ధన్యవాదాలు అని అలాగే , ముఖ్యమంత్రి చంద్రబాబు,నారా లోకేష్ ఆసియా ఖండంలోనే అతిపెద్ద మిర్చి యార్డ్ బాధ్యతను నాపై నమ్మకం ఉంచి అప్పగించినందుకు అదే విధంగా కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మిర్చి యార్డ్ చైర్మన్ కుర్రా అప్పారావు, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు,జవ్వాజి మధన్ మోహన్,బండారుపల్లి సత్యనారాయణ, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, కుర్రా రత్తయ్య, పావులూరి శ్రీనివాసరావు, ధూళిపాళ్ల పద్మ, నాగబైరు ఆంజనేయులు, దండ శ్రీను, కొత్త మోహన్, తాళ్లూరి సాంబశివరావు, పోపూరి వెంకయ్య, నాగళ్ల రాంబాబు, మద్దూరి శ్రీనివాస రెడ్డి, నల్లమోతు హరిబాబు,గుర్రం నాగ పూర్ణచంద్రరావు,నల్లూరి హరిబాబు, మస్తాన్ వలి, తహసీల్దార్ విజయశ్రీ,, డిప్యూటీ తహసీల్దార్ అనురాధ,ఆర్.ఐ సైదా, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ సక్రమంగా జరగాలి

**- కలెక్టర్లను ఆదేశించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రెవెన్యూ సంబంధిత సమస్యలను వీలైనంత వరకూ తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ఈ నెల 2 నుండి 9 వరకూ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నందున ఆ పంపిణీ కార్యక్రమం సక్రమంగా జరిగేలా జిల్లా కలక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కలెక్టర్లను ఆదేశించారు. రైల్వే అండర్ బ్రిడ్జిలు, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, రైల్వేకు సంబంధించి పెండింగ్ భూసేకరణ కేసులకు సంబంధించిన అంశాలు, పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణి, పాజిటివ్ పబ్లిక్ పెరసెప్సన్, డాక్యుమెంట్ అప్లోడ్ ఏజెంట్ అంశాలపై శుక్రవారం జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ పాత పట్టాదార్ పాస్ పుస్తకాల స్థానే రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీని చేపట్టడం జరిగిందని ఏడాది పాటు ప్రతినెలా ఈపాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి భూమి ఉన్న ప్రతి రైతుకూ ఈకొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలక్టర్లు ఈపాస్ పుస్తకాల పంపిణీని స్వయంగా పరిశీలించాలని స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో పంపిణీ జరిగేలా చూడాలని ఆదేశించారు.ఇప్పటికే రెవెన్యూ శాఖ ద్వారా జిల్లాలకు తగిన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి వర్యులు కూడా జిల్లాల్లో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారని సిఎస్ పేర్కొన్నారు.దశల వారీగా అన్ని రైల్వే లెవెల్ క్రాసింగ్ లను తొలగించి వాటి స్థాన్ రైల్వే ఓవర్ బ్రిడ్జిలు లేదా రైలేవే అండర్ బ్రిడ్జిల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నందున అవసరమైన ఆర్ఓబి,ఆర్ యుబిల నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు, తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హోంగార్డుల సమస్యలు పరిష్కరించాలి

## అక్కినపల్లి బాలయ్య సీపీఐ మండల సెక్రెటరీ




**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియమితులైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్థానికత కలిగిన హోంగార్డులను సొంత రాష్ట్రాలకు బదిలీ చేయించేందుకుగాను, వారి సమస్యలు, డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ.. అక్కినపల్లి బాలయ్యసీపీఐ మండల సెక్రెటరీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కోరినారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జూన్, 2014 తరువాత ఆంధ్రప్రదేశ్ స్థానికతకు చెందిన హోమ్ గార్డ్స్ తెలంగాణలో ఉండిపోవాలసి వచ్చిందన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులను వారి స్థానికత ప్రకారం మార్చినప్పటికీ, హోంగార్డులను మార్చలేదు. హోంగార్డ్స్ కానిస్టేబుల్ గా చాలా మంది రిక్రూట్ అయ్యారు. అదేవిధంగా హోంగార్డ్ పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయి వాటిలలో మాకు అవకాశం ఇయ్యాలని హోంగార్డులు కోరుతున్నారు. రాష్ట్రంలోని హోగార్డుల సమస్యల పరిష్కారంపైన, తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీల వ్యవహారంపైన కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దురదృష్టకరం. నిత్యం తమ విధులతోను, కుటుంబాలకు దూరంగా ఉంటూ అంకిత భావమైన సేవలందిస్తున్న విషయం మీకు విదితమే. 15 సంవత్సరాల క్రితం ఉమ్మడి హోమ్ గార్డు ఉద్యోగం కోసం తెలంగాణలోను, కుటుంబం ఆంధ్రప్రదేశ్‌లోను ఉంటూ వారి విధులు కొనసాగిస్తున్నారు. హోంగార్డుల అసలు విధులతోపాటు మంత్రులు, పోలీసు ఉన్నతాధికారుల ఇళ్లల్లో అనధికారిక సేవలకు వినియోగించుకుంటున్నారు. హోమ్ గార్డుల ఉద్యోగం తెలంగాణలోను, కుటుంబం ఆంధ్రప్రదేశ్‌లో ఉండటం వలన వారు మానసికంగాను, కుటుంబపరంగాను విధులకు వెళ్లడానికి రవాణపరంగా, ఆర్థికంగా సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. అదే తరహాగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన హోంగార్డులు ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర విభజన జరిగి దాదాపుగా 11సంవత్సరాలు అవుతున్నప్పటికీ, స్వరాష్ట్రాలకు వెళ్లాలని ఎదురుచూస్తున్న హోమ్ గార్డుల సమస్యల్ని ఇప్పటికే అనేక మార్లు మీ దృష్టికి, హోంమంత్రి వంగలపూడి అనిత కి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చినా పరిష్కారమవ్వలేదు. తమరు హోమ్ గార్డుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తెలంగాణలో పనిచేస్తున్న వారిని రాష్ట్రానికి వచ్చేలా కృషిచేయాలని అనేకసార్లు సీపీఐ పార్టీ తరఫున మీకు లేఖలు రాసినప్పటికీ, ప్రభుత్వం పట్టించుకోలేదు. హోమ్ గార్డుల తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉండంటం వలన, వారిని చూసుకోలేకపోతున్నారు. ఒక వైపు వారి పిల్లలు తెలంగాణలోను, ఆంధ్రప్రదేశ్‌లోను చదువుతున్నారు. వారి బదిలీలు సకాలంలో కొనసాగకపోవడంతో భవిష్యత్తులో రాష్ట్ర స్థానికతను కోల్పోవాలిసి వస్తుంది. చిన్నస్థాయి ఉద్యోగులు, వారి కుటుంబ, ఆర్థిక పరిస్థితులు దృష్టా హోంగార్డులు తెలంగాణలో పనిచేయడం, ఉండిపోవడం వలన వారి కుటుంబాల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. సుప్రీం కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా రాష్ట్రంలోని హోంగార్డులకు పూర్తి వేతనాలు చెల్లించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, హోంగార్డుల రోజువారి వేతనం రూ. 1,124 చెల్లించాలని, రాష్ట్రంలోని హోంగార్డులకు యూనిఫామ్ కిట్టు చేంజ్ చేస్తూ (బ్లూ కి పిక్ అప్ బ్లాక్ బెల్ట్ బ్లాక్ విజిల్ కార్డు హ్యాండ్ లోగో), వాషింగ్, కవాతు అలవెన్స్ వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పెంచి ఇవ్వాలని రాష్ట్ర జీతాలను పే స్కేల్ రూపంలో అందించాలని తదితర వారి డిమాండ్లను మీ దృష్టికి తీసుకొచ్చిన విషయం తెలిసిందే అన్నారు. హెల్త్‌కార్డులు ఆరోగ్యపరమైన సమస్యలు ఉన్న వారికి ఉచిత మందులు పంపిణీ చేయాలని, జీవో నంబరు 77 ప్రకారం ఇళ్ల స్థలాలు, అందరికీ ఇళ్ల స్థలాలను మూడు సెంట్లుగా మార్చి ఇప్పించాలని కోరుతున్నాం. రాష్ట్రంలో హోంగార్డులు ఎక్కడి నుంచి ఎక్కడికైనా విధుల నిమిత్తం రవాణా చేసేందుకు బస్‌పాస్‌లను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో హోంగార్డులను దశలవారీగా రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చింది తమకు తెలిసినదే దాన్ని నెరవేర్చాలని కోరుకుంటున్నారు. హోమ్ గార్డుల తల్లితండ్రులు వృద్ధాప్యంలో ఉండంటం వలన, వారిని చూసుకోలేకపోతున్నారు. హోమ్ గార్డుల పిల్లలు తెలంగాణలో చదువుతున్నారు. వారు భవిష్యత్తులో రాష్ట్ర స్థానికతను కోల్పోవాలిసి వస్తుంది. హోమ్ గార్డుల చిన్న స్థాయి ఉద్యోగులు, వారి కుటుంబం, ఆర్థిక పరిస్థితులు దృష్టా హోంగార్డులు తెలంగాణలో పనిచేస్తూ ఉండిపోవడం వల్ల వారి కుటుంబాల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం సత్వరమే స్పందించి హోంగార్డుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నాం అన్నారు.

# అన్నదాతల బతుకులు మారాలి అన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే చదలవాడ





**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్:**నరసరావుపేట మండలం ఇస్సపాలెంలో రాజము ద్రతో తయారు చేసిన కొత్త పాసు పుస్తకాలను శు క్రవారం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరావు, కల్చరల్ డైరెక్టర్ బండారుపల్లి విశ్వేశ్వరరావు, బండ్ల మూడి చంద్రశేఖర్, శ్రీనివాస రావు, కోటీశ్వ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే రెవెన్యూ అధికారులు మరింత బాధ్యత గా పనిచే యాలని సూచించారు. సర్వేలు, సమావేశా ల వల్ల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండలేక పోతు న్నారని, ఆ లోటును భర్తీ చేస్తూ ప్రజా సమస్య లను సత్వరమే పరిష్కరించాలని, అప్పుడే ప్రభు త్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. కొత్త సంవత్స రంలో ఏపీలో రైతులకు కూటమి ప్రభుత్వం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ ప్రారంభిం చింది. నేటి నుంచి ఊరూరా గ్రామసభలు నిర్వహి స్తుంది. గత వైసీపీ పాలనలో సీఎం జగన్ బొమ్మలతో పట్టాదారు. పాస్‌పుస్తకాలు పంపిణి జరిగింది. దీనిపై రైతుల నుంచి అప్పుడు తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. గత ప్రభుత్వంలో రాష్ట్రం ని 20 ఏళ్లు వెనక్కి పంపించిందన్నారు. జగన్ ప్రభుత్వం భూకబ్జాలు చేసింది. అయితే కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణి చేస్తామని, రైతులకు భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చింది. అందుకు అనుగుణంగా జనవరి 2 నుంచి పంపిణీకి కావాల్సిన నూతన పుస్తకా లను రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్ తో పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించిన శాసనసభ్యులు చదలవాడ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో శు క్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరిగింది. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్య లపై వినతి పత్రాలు అందించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని ప్రజా వేదిక నందు ప్రజా సమస్యల నుంచి వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించడంతో నియోజకవర్గ ప్రజలలో నమ్మకం ఏర్పడడంతో ఆనంద భావం వ్యక్తం చేశారు. నియోజ కవర్గంలో ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల కి ఫోన్ చేస్తూ వారి సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల మన్నెల పొందుతున్న డాక్టర్ చదలవాడ అరవింద బాబు నియోజకవర్గంలో ప్రజలు వారి యొక్క సమస్యను నేరుగా నాకు తెలియపరచగలరని పిజి.ఆర్.ఎస్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియజేస్తామని తెలియజేశారు. సత్వరమే పరిష్కారం దొరుకుతుం దని అందరూ ప్రజా వేదిక ని ఉపయోగించుకోవాలని తెలియజే శారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న ప్రభుత్వ అధికారులు మరియు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గురజాల గంగవరం ఎంపీటీసీ చిన్నఓబయ్య గుండెపోటుతో మృతి



**గురజాల మేజర్ న్యూస్ :** గురజాల మండలంలో ని గంగవరం గ్రామంలో ఎంపీటీసీ చిన్న ఓబయ్య శు క్రవారం గుండెపోటుతో మృతి చెందారు చిన్న ఓబయ్యకు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో స్ట్రోక్ వచ్చినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు ఆ వెంటనే బంధువులు గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అప్పటికే ఓబయ్య మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా వెలపిస్తున్నారు గ్రామంలో విషాద ఛాయలో అలముకున్నాయి ఓబయ్య మృతదేహానికి పలువురు రాజకీయ వ్యక్తులు పూలదండలు వేసి సంతాపం తెలిపారు.

# ఆల్ ఇండియా ఘట్టమనేని సూపర్ స్టార్ కృష్ణ

## మహేష్ బాబు చారిటబుల్ ట్రస్ట్ సేవాసమితి ఆర్థిక సహాయం



**పిడుగురాళ్ల,మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా ఘట్టమనేని సూపర్ స్టార్ కృష్ణ,మహేష్ బాబు చారిటబుల్ ట్రస్ట్ సేవాసమితి ఆర్థిక సహాయం అందిస్తున్నది. విద్య, ఆరోగ్య పరంగా ఆర్థిక సాయం అందిస్తుంది. ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పిడుగురాళ్ల పట్టణానికి చెందిన సూపర్ స్టార్ కృష్ణ సీనియర్ అభిమాని షేక్ కరీముల్లా క్యాన్సర్ వ్యాధి తో బాధపడుతున్న సంగతి తెలిసి ఘట్టమనేని సేవాసమితి వారి దృష్టికి తీసుకెళ్లగా కుటుంబ ఖర్చుల నిమిత్తం రూ. 11,116లు. అక్షరాల 11 వేల 116 రూపాయలు. అదేవిధంగా పిడుగురాళ్ళ పట్టణ కృష్ణ , మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులు బీమవరపు అయ్యప్ప, మండల అధ్యక్షుడు షేక్ అల్లభక్షు 30 కేజీల బియ్యం బ్యాగ్ ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా అభిమాని కరీముల్లా మాట్లాడుతూ.. నా ఆరోగ్య సమస్యలు తెలుసుకొని నన్ను గుర్తించి నా కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేసిన ఘట్టమనేని సేవాసమితి వారికి పట్టణ అభిమానులకు ప్రత్యేక ధన్యవాదు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీమవరపు అయ్యప్ప,అల్లభక్షు మాట్లాడుతూ.. సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు ఫ్యాన్స్ కి ఆరోగ్య సమస్యలు ఉన్న వారు మహేష్ బాబు ఫౌండేషన్ ద్వారా జరుగుతున్న సహాయ కార్యక్రమాలు, ముఖ్యంగా విద్యా, వైద్య ఆరోగ్య రంగాలలో చాలా ముఖ్యమైనవి, సూపర్ స్టార్ కృష్ణ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సహాయం కోరేవారు ఘట్టమనేని సేవాసమితి వారికి గాని, లేదా మాదృషికి తీసుకొచ్చిన తోచిన సహాయం చెయ్యడానికి ట్రస్ట్, మేమూ సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీమవరపు అయ్యప్ప, షేక్ అల్లభక్షు, కోటి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా మోటార్ సైకిల్ దొంగ అరెస్ట్



**వినుకొండ మేజర్ న్యూస్** వినుకొండ పట్టణ పలు ప్రాంతంలో బైకులను దొంగతనాలు చేస్తూ దొంగ నుంచి 16 బైకులు స్వాధీనం చేసుకున్న పోలీసులువివరాలు వెల్లడించిన డి.ఎస్.పి హనుమంతరావుఅంతర్ జిల్లా మోటార్ సైకిల్ దొంగను వినుకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. పల్నాడు జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఆదేశాల మేరకు శుక్రవారం వినుకొండ టౌన్ పోలీస్ స్టేషన్లో నరసరావుపేట డిఎస్పి హనుమంతరావు మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. బొల్లాపల్లి మండలం పేరూరుపాడు గ్రామానికి చెందిన వడితే సత్తార్ నాయక్ మోటార్ సైకిళ్ల దొంగను స్థానిక వెల్లటూరు రోడ్ లోని మిద్దె భాయ్ వద్ద వినుకొండ పట్టణ సిఐ బి, ప్రభాకర్, ఏ.బాలకృష్ణ వాహనాల తనిఖీలు చేస్తుండగా దొంగని గుర్తించి అరెస్ట్ చేయడం జరిగింది అన్నారు. వెల్లటూరు నుండి వినకొండ వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న సత్తార్ నాయకును బండి ఆపి తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్ వివరాలు లేకపోవడంతో దింగిలించిన మోటార్ సైకిల్ గా గుర్తించడం జరిగింది. దీనిపై సత్తార్ నాయక్ ను పోలీసులు విచారించగా తాను 9వ తరగతి చదువుతున్నారని, చదువు మానివేసి పరదాలు కొట్టుకునే పనికి వెళ్లేవాడినని, 10 ఏళ్ల తర్వాత శాంతి బాయ్ అనే ఆమెతో ప్రేమ వివాహం జరిగిందని, ఇద్దరు సంతానం కలరని, గత 5 ఏళ్లుగా పరదాల వ్యాపారం మానేసి ఆటో నడుపుతూ జీవించేవాడని వివరించారు. దుర్వ్యసనాలకు బానిసైన సత్తార్ నాయక్ విలాసాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించేందుకు మోటార్ సైకిళ్లు దొంగతనం చేసేవాడని తెలిపారు. ఇలా వినుకొండ, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నాగార్జునసాగర్, మార్కాపురం, మంగళగిరి, ఏరియాల్లో దొంగతనం చేసిన బైకులను తర్వాత అమ్ముకునేందుకు వెల్లటూరు గ్రామ రిజర్వ్ ఫారెస్ట్ వద్ద దాచినట్లు, తాను వేసుకు వచ్చిన బైక్ కూడా అలా దొంగతనం చేసినదేనని చెప్పడంతో అరెస్టు చేసి, 8 లక్షలు విలువ గల 16 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ హనుమంతరావు తెలిపారు. వీటిలో 6 బైకులకు వివరాలు లేవని, 10 బైకులకు సంబంధించిన పూర్తి వివరాలను వారు వెల్లడించారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## విద్యుదాఘాతంతో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ మృతి

**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ మృతి చెందాడు. గోరంట్ల చిల్లీస్ సమీపంలోని సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం ఈ దుర్ఘటన జరిగింది. గతంలో కూడా ఇదే సబ్ స్టేషన్ లో వాచ్మెన్ గా పనిచేస్తున్న చెన్నం అరుణ్ కుమార్ అనే వ్యక్తి విద్యుత్ షాక్ తో మృతి చెందటం విచారకరం. గుంటూరు నగర శివారు రెడ్డిపాలెం ప్రాంతానికి చెందిన తోకల పరంజ్యోతి (24) అనే యువకుడు ప్రైవేట్ ఎలక్ట్రిషన్ గా పని చేస్తూ ఉంటాడు. సబ్ స్టేషన్ సమీపంలో విద్యుత్ తీగలు మరమత్తు కోసం స్తంభం పైకి ఎక్కాడు. పనులు చేయడానికి ప్రయత్నిస్తూ ఉండగా ఒకసారిగా షాక్ తగిలి కింద పడిపోయాడు. చికిత్స నిమిత్తం ప్రైవేటు వైద్యశాలకు తరలించగా వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతునికి వివాహం కాలేదు. ఐటిఐ చదువుకొని ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తండ్రి ప్రసాద్ కు ఇద్దరు సంతానం. మృతి చెందిన పరంజ్యోతి పెద్ద కుమారుడు. విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. విద్యుత్ సబ్ స్టేషన్ సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే పరంజ్యోతి చనిపోయాడని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమైనారు. సిఐ వంశీధర్ సూచన మేరకు సంఘటనపై విచారణ చేసి కేసు నమోదు చేస్తామని ఎస్సై రామకృష్ణ విలేకరులకు తెలిపారు.

## పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఆన్లైన్ యాప్ లో రుణం ఇప్పిస్తానని నమ్మబలికి మోసగించిన ఘటన మంగళగిరిలో చోటు చేసుకుంది. సేకరించిన వివరాల మేరకు... మంగళగిరి నగరంలోని గౌతమ బుద్ధ రోడ్డు వెంబడి గల ఓ పాల బూత్ లో రమేష్ బాబు తన భార్యతో కలిసి పని చేస్తూ జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి ఓ గుర్తు తెలియని యువకుడు పాల బూత్ వద్దకు వచ్చి పేటీఎం ద్వారా రుణాన్ని ఇప్పిస్తానని నమ్మబలికాడు. దీంతో రమేష్ తన ఫోన్లో లోన్ యాప్ ఉందని, తనకు లోన్ అర్హత ఉందో లేదో పరిశీలించాలని సూచించి గుర్తుతెలియని యువకుడికి తన సెల్ ఫోన్ ను ఇచ్చాడు. యాప్ లో లోన్ ఆఫర్లు ఏమీ లేవని చెప్పి వేరే బ్యాంకులో చేద్దామని చెప్పి బ్యాంక్ ఆఫ్ ఇండియా యాప్ ఇన్స్టాల్ చేశాడు. ఈ క్రమంలో ఏటీఎం కార్డు వివరాలు కావాలని అడగడంతో రమేష్ గుర్తు తెలియని యువకుడికి తన ఏటీఎం కార్డును ఇచ్చాడు. ఈలోగా పాల బూతు వద్దకు కస్టమర్లు వచ్చారు. అదే సమయంలో యువకుడు టాయిలెట్ కు వెళ్లి వస్తానని నమ్మ బలికాడు. అయితే యువకుడు రమేష్ ఏటీఎం కార్డును తన జేబులో పెట్టుకుని వెళ్లిపోయాడు. కొద్దిసేపటి అనంతరం ఫోన్ లో రూ 50 వేలు డ్రా చేసినట్లు మెసేజ్ రావడంతో రమేష్ ఒక్కసారిగా ఖంగు తిన్నాడు. జరిగిన ఘటనపై మంగళగిరి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# సామాజిక సంస్కరణల జ్వాల, సావిత్రి బాయి

- మహిళా సాధికారితకు నిలువెత్తు రూపం.
- ఉపాధ్యాయురాలిగా, సంస్కర్తగా, సేవకురాలిగా, రచయితగా బహుముఖ ప్రజ్ఞాశాలి... సావిత్రి.
- నేడు సావిత్రి బాయి పూలే 195వ జయంతి.



మహాత్మా జోతిరావు పూలే - చదువుల తల్లి సావిత్రిబాయి

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** మహిళల హక్కుల కోసం వందేళ్ళ క్రితమే పోరాడిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ఆధునిక స్త్రీవాది, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే. విద్య, అక్షరాస్యత రంగంలో మహిళల అభ్యున్నతి కోసం విప్లవాత్మకమైన కృషి చేశారు. విద్య తోనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని నమ్మి అనుభవించి,అనుసరించి మహనీయురాలు సావిత్రి. ఈ తరంలో విద్యనభ్యసిస్తున్న మహిళలందరికీ ఆమె జన్మదినం ఒక ముఖ్యమైన రోజు. సావిత్రిబాయి 195 వ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక కథనం. 1848లో మొట్టమొదటి బాలికల పాఠశాల స్థాపన సావిత్రిబాయి పూలే జనవరి 03, 1831న మహారాష్ట్రలోని నైగావ్‌లో జన్మించారు. ఆమె కార్యకర్త సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలేతో బాల్య వివాహం జరిగింది.ఆమె భర్త మద్దతుతో ఆమె చదవడం, రాయడం మరియు 1848లో పూణేలో భిడే వాడా అనే భారతదేశంలోని మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించారు.అణగారిన తరగతికి, మహిళలకు సాధికారత కల్పించడానికి, మిగిలిన సమాజంలోని వారితో సమానంగా నిలబడటానికి విద్య ఒక్కటే ఏకైక మాధ్యమం అని వారిద్దరూ విశ్వసించారు. అహ్మద్ నగర్‌లోని అమెరికన్ మిషనరీస్ అనే సంస్థ మరియు పూణేలోని నార్మల్ స్కూల్‌లో బోధనా శిక్షణను పూర్తి చేసింది.1851 నాటికి, వీరిద్దరూ పూణేలో 150 మంది బాలికలతో మూడు పాఠశాలలను ప్రారంభించారు. బాల్య వివాహ వ్యతిరేక ఉద్యమంలో..1852లో మహిళల హక్కులపై అవగాహన కల్పించడానికి సావిత్రిబాయి మహిళా సేవా మండల్‌ను ప్రారంభించారు. సమానత్వం ప్రబలంగా ఉంది మరియు అన్ని కులాల సభ్యులను ఒకే చోట కూర్చోబెట్టారు. ఆమె బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రచారానికి నాయకత్వం వహించింది. వితంతు పునర్వివాహానికి మద్దతు ఇచ్చి వారికి అండగా నిలిచింది. 1863లో, గర్భిణీ దోపిడీకి గురైన బ్రాహ్మణ వితంతువుల భద్రత,వారి పిల్లల పోషణ కోసం వారి స్వంత ఇంట్లో శిశుహత్య నివారణ కోసం ఒక గృహం ప్రారంభ మైంది.1890లో జ్యోతిరావు మరణించిన తర్వాత, సామాజిక నిబంధనలను ధిక్కరించి, ఆమె తన భర్త చితికి నిప్పంటించింది. ఆమె భాగస్వామి మరణం సావిత్రిబాయిని ఆపలేదు, ఆమె సత్య శోధక్ సమాజ్ సంస్థ పనిని ముందుకు తీసుకెళ్లింది . ఆమె 1873లో మొదటి సత్యశోధక్ వివాహాన్ని కూడా ప్రారంభించింది, ఈ వివాహంలో కట్నం, బ్రాహ్మణ పూజారులు లేదా బ్రాహ్మణ ఆచారాలు లేవు. రచయితగా అణచివేతపై ధిక్కార స్వరం.. సావిత్రి అనేక పుస్తకాలను సైతం రచించారు.ఆమె కవితా పుస్తకాలు కావ్య ఫూలే, బవన్ కాశి సుబోధ్ రత్నాకర్, ఇవి వరుసగా 1854, 1892లో ప్రచురించబడ్డాయి. ఆమె తన కవితలో, అణగారిన వర్గాల విద్యా ఆవశ్యకత ను,అణచివేతలపై ధికార స్వరాన్ని వినిపించారు. 1897 లో ప్లేగు వ్యాధి, పూణే నగరాన్ని వణికించింది. సావిత్రీబాయి పూలే తన కుమారుడు యశ్వంత్తో కలిసి వ్యాధిగ్రస్తులకు సేవ చేసారు. పేదలకోసం ఆమె జోలెపట్టి విరాళాలు సేకరించి అందించారు. ప్లేగు వ్యాధి సోకిన పేదలకు దగ్గరుండి సేవలందించారు. ప్లేగు వ్యాధి సోకిన దళిత చిన్నపిల్లలని తన చంకన వేసుకొని చికిత్స చేసి కాపాడారు. చివరికి ఆ ప్లేగు వ్యాధే ఆమెకు సోకి 1897 మార్చి 10న మరణించారు. ఆమె దత్తపుత్రుడు యశ్వంత్ జరిపించారు. సావిత్రి బాయి అంత్యక్రియలు నిర్వహించారు. ఆధునిక మహిళగా, ఉపాధ్యాయురాలుగా, రచయితగా, సంస్కర్తగా,సామాజిక సేవకురాలుగా, ఆమె విభిన్న ప్రతిభ పోరాటం.. నేటితరం మహిళలకు స్ఫూర్తిదాయకం

## దళితులకు బొల్లా క్షమాపణలు చెప్పాలి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు గుండాల స్వెనోమ్ డిమాండ్



**వినుకొండ మేజర్ న్యూస్ :** దళితుల చర్చిని కూల్చారు.. దీపాలు ఆర్పారు ఎస్ఎస్పీ ఇళు, షావులు కూల్చారు చర్చి కమిటీ ఎన్నికల్లో తలదూర్చి సంఘంలో చిచ్చుపెట్టారని ధ్వజంవినుకొండ వినుకొండ నియోజకవర్గంలోని దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తక్షణమే దళితులకు క్షమాపణ చెప్పాలని జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు గుండాల స్వెనోమ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని తన కార్యాలయంలో గుండాల స్వెనోమ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దళితులు ఓట్లు వేసి గెలిపిస్తే ఎస్ఎస్పి స్థలంలోని సుమారు 200 ఇళ్లను, చిరు దుకాణాలను కూల్చి దళితులు, పేదలు, విశ్రాంత ఎస్ఎస్పీ చిరు ఉద్యోగులు, స్వయం ఉపాధి దారుల పొట్టగొట్టారని, వారిని రోడ్డుపై పడేశారని బొల్లాను దుయ్యబట్టారు. వినుకొండ పట్టణంలోని ఎస్ఎస్పీ స్థలంలో అన్ని మతాలకు సంబంధించిన మందిరాలు ఉంటే, కేవలం దళితులకు చెందిన పెనుయేలు చర్చిని మాత్రమే ఎందుకు కూల్చారో చెప్పాలని స్వెనోమ్ ప్రశ్నించారు. దళితులు అంటే బొల్లా బ్రహ్మనాయుడుకు చిన్న చూపు అని, అందుకే ఏబీఎం కాంపౌండ్లోని చర్చి స్థలాన్ని వ్యాపార వేత్తకు కట్టబెట్టారని, అదేవిధంగా జయప్రధ ఆసుపత్రి(మిస్సమ్మ బంగ్లా) స్థలాన్ని ఇతరులకు కట్టబెట్టేందుకు ప్రయత్నించి కుదరకపోవటంతో రూ.4లక్షలు డబ్బులిచ్చి అక్కడ సిలువను ప్రతిష్ఠించి దళితుల మనోభావాలతో ఆడుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని ఇమ్మానియేలు తెలుగు బాప్టిస్టు చర్చికి ఏనాడూ రూ.5వేలు కూడా ఇవ్వని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు క్రిస్మస్ రోజున వెళ్లి రూ.10 లక్షలు చందా ఇస్తామని ప్రకటించటం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. ఆ చర్చి ఎన్నికల్లో తలదూర్చి బొల్లా పెద్ద తప్పు చేశారని ఆరోపించారు. బొల్లా జోక్యం వల్ల సంఘంలో చీలిక వచ్చి రెండు వర్గాలు చీలిపోవటం బాధాకరమని స్వెనోమ్ ఆవేదన వ్యక్తం చేశారు. బొల్లా దళిత ద్రోహి అన్న విషయాన్ని ఇప్పటికైనా దళిత సోదరులు గుర్తించాలన్నారు. దళితులపై బొల్లా చిన్నచూపును నేటికీ మానుకోకపోవటంతో మనస్సుకు బాధ కలిగినట్లు ఆయన వెల్లడించారు. గతంలో బొల్లాకు సన్నిహితంగా ఉండి, నేడు బొల్లాపై విమర్శలు చేయటమేమిటని మీడియా ప్రశ్నించగా జగన్మోహన్ రెడ్డి కోసం మాత్రమే తాము పనిచేశామని, బొల్లా బ్రహ్మనాయుడు తీరులో దళితుల పట్ల మార్పు రాకపోవటం, మార్పు వస్తుందన్న నమ్మకం లేకపోవటం వల్లనే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని స్వెనోమ్ వెల్లడించారు.

## కాకాని శివయ్య సన్నిధిలో శివముక్కోటి - స్వామి వారికి విశేష అన్నాభిషేకం, గ్రామోత్సవము



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకానిలో వేం చేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానములో శనివారం ఆరుద్రోత్సవము జరుగునని దీని యొక్క విశిష్టతను దేవస్థాన అర్చకులు వివరిస్తూ సూర్యుడు ధనస్సు రాశిలో ప్రవేశించిన పిమ్మట ధనుర్మాసములో వచ్చు ఆరుద్రా నక్షత్రమున ఈశ్వరునికి అరుద్రోత్సవము, తెల్లవారుజామున ఉత్తరద్వార దర్శనము జరుగునని, విశేషించి శ్రీ మల్లేశ్వరస్వామి వారికి పంచామృతముల అభిషేకము తదుపరి అన్నాభిషేకముతో అభిషేకించుట వలన పాడి పంటలు వృద్ధి కలిగి, దేశమంతా సస్యశ్యామలమెం విరాజిల్లునని, దీనినే శివముక్కోటి అని కూడ అందురని దేవస్థాన స్థానాచార్యులు పొత్తూరి సాంబశివరావు, ప్రధాన అర్చక పొత్తూరి లక్ష్మీనారాయణ వరప్రసాదు తెలిపినారు. ఆరుద్రోత్సవము రోజు తెల్లవారు జామున గం. 4.00 లకు బ్రాహ్మీ ముహూర్తమున విఘ్నేశ్వరపూజ, పుణ్యహావాచన, మహన్యాస్య పూర్వక ఏకాథ రుద్ర పంచామృత అన్నాభిషేకము విశేషముగా శ్రీ మల్లేశ్వరస్వామి వారికి నిర్వహించబడునని, తదుపరి ప్రత్యేక పూలతో అలంకరించిన నంది వాహనముపై శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము మేళ తాళములు మధ్య అత్యంత వైభవోపేతముగా పెదకాకాని పుర వీధులలో నిర్వహించబడునని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఆరుద్రోత్సవము పర్వదినమున శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారిని దర్శించుకొని గ్రామోత్సవము నందు పెదకాకాని గ్రామ ప్రజలు మరియు భక్తులు పాల్గొని, తీర్ధ ప్రసాదములు స్వీకరించి శ్రీ మల్లేశ్వరస్వామి వారి కృపకు ప్రాతులు కావలసినదిగా ఆలయ ఉపకమీషనరు భక్తులకు విజ్ఞప్తి చేసినారు.